


# విజయభాను

విశాఖపట్నం, శనివారం 08-07-2017 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 40 సంచిక : 296 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## బాధితులకు సీఎం చంద్రబాబు సహాయం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సందర్శకుల సమస్యలు శుక్రవారం సావధానంగా విన్నారు. ఒక్కొక్కరూ తమ సమస్యను సీఎంకు వివరించగా, ఆయన అక్కడికక్కడే సహాయం ప్రకటించారు. బాధితులకు వీలైనంత త్వరగా సహాయం అందజేయాలని అధికారులను ఆదేశించారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న తమ కుమార్తెను ఆదుకోవాలని అనంతపురం జిల్లా బుక్కపట్నం మండలం పాముదుర్తి గ్రామానికి చెందిన బేబీ తేజస్విని తల్లిదండ్రులు చేసిన వినతికి చంద్రబాబు స్పందించారు. వైద్యసహా యం కోసం రూ.3లక్షలు ప్రకటించారు. నెలలు నిండకుండానే పుట్టిన బేబీ సుదీప్తికి రూ.5లక్షలతో పాటు మరింత మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఏలూరుకు చెందిన గురిజాల



నాగేశ్వరరావుకు రూ.2.5లక్షలు, తల్లిదండ్రులను కోల్పోయిన ఇంజినీరింగ్ విద్యార్థిని దీపికకు

తరువాయి 2లో

## జిఎస్‌టిపై అవగాహనలేమే అపోహాలకు కారణం

### కేంద్ర సైన్సు, టెక్నాలజీ శాఖ సహాయ మంత్రి వై.ఎస్.చౌదరి



విశాఖపట్నం: కేంద్రం ప్రవేశపెట్టిన వస్తు, సేవల పన్ను విధానం దేశ ఆర్థిక సమగ్రాభివృద్ధికి ఉత్తమ చోదకమని, దాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కేంద్ర సైన్సు, టెక్నాలజీ శాఖ సహాయమంత్రి వై.ఎస్.చౌదరి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక వుడా చిల్డ్రన్ థియేటర్‌లో జిఎస్‌టిపై నిర్వహించిన అవగాహన సదస్సులో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు, రాష్ట్రమంత్రులు చింతకాయల అయ్యన్నపాత్రుడు, గంటా శ్రీనివాసరావు తదితరులతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా కేంద్ర సహాయ మంత్రి వైఎస్.చౌదరి మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోది జిఎస్‌టి ద్వారా దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం

తరువాయి 2లో

## ప్రారంభమైన జీ20 సదస్సు

- హాజరైన ప్రపంచ నేతలు
- బ్రిక్స్ నిర్వహణను అభినందించిన మోదీ
- ఉగ్రవాదంపై భారత్ పోరును ప్రశంసించిన జిన్‌పింగ్



హాంబర్గ్: హాంబర్గ్ వేదికగా జీ20 సదస్సు శుక్రవారం ప్రారంభమైంది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు మోదీ, జిన్‌పింగ్‌లతో పాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్, బ్రిటన్ ప్రధాని థెరిసా మే, జపాన్ ప్రధాని షింజో అబే, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయల్ మేక్రాన్ తదితర ప్రపంచ నేతలు హాజరయ్యారు. వీరికి జర్మనీ ఛాన్సలర్ ఏంజెలా మెర్కెల్ సాదర స్వాగతం పలికారు.

అయితే సిక్కిం సరిహద్దుల్లో భారత్-చైనా మధ్య తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో జీ 20 సదస్సులో మోదీ, జిన్‌పింగ్‌లు కలిసి

తరువాయి 2లో

## రాష్ట్రపతికి జులై 23న వీడ్కోలు



దిల్లీ: రాష్ట్రపతిగా పదవీ విరమణ చేయనున్న ప్రణబ్ ముఖర్జీకి పార్లమెంట్ ఉభయసభలు ఘన వీడ్కోలు పలకనున్నాయి. జులై 23న పార్లమెంట్ సభ్యులు రాష్ట్రపతికి వీడ్కోలు ఇవ్వనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. 2012 జులై 25న భారత 13వ రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన

తరువాయి 2లో

## జమ్ము కశ్మీర్‌లో జీఎస్‌టీ బిల్లుకు ఆమోదం




శ్రీనగర్: ప్రతిపక్షాల ఆందోళనల మధ్య జమ్ము కశ్మీర్ శాసనసభ జీఎస్‌టీ బిల్లును ఆమోదించింది.

దీంతో వస్తు సేవల పన్ను అమలు చేయనున్న చివరి రాష్ట్రం జమ్ము కానుంది. జమ్ము-కశ్మీర్ వస్తు సేవల పన్ను బిల్లు 2017 పేరుతో ఉన్న బిల్లును రాష్ట్ర ఆర్థిక మంత్రి హసీబ్ ద్రబు శుక్రవారం శాసనసభలో ప్రవేశపెట్టారు.

జీఎస్‌టీ అమలు చేయాలన్న రాష్ట్రపతి ఉత్వర్వును పాటిస్తూ జమ్ము కశ్మీర్ ప్రత్యేక హోదాను ప్రభుత్వం తాకట్టు పెట్టిందంటూ ప్రతిపక్షాలు సభను బహిష్కరించాయి. ఆ తర్వాత బిల్లును మూజువాణి ఓటు ద్వారా ఆమోదించారు. రాత్రి నుంచే రాష్ట్రంలో జీఎస్‌టీ అమల్లోకి రానుంది. జీఎస్‌టీతో జమ్ము కశ్మీర్ స్వయం ప్రతిపత్తికి ఎలాంటి భంగం కలగదని ప్రభుత్వం స్పష్టం చేసింది.

## చట్టప్రకారమే లాలూపై సీబీఐ దాడులు



దిల్లీ: బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ అధినేత లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన కుటుంబసభ్యుల ఇళ్లల్లో సీబీఐ సోదాలపై కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి వెంకయ్యనాయుడు స్పందించారు. ఆర్జేడీ నేతలు ఆరోపిస్తున్నట్లుగా సీబీఐ సోదాల వెనుక కేంద్రం, భాజపా ప్రమేయం లేదని వెంకయ్యనాయుడు తెలిపారు. చట్టం ప్రకారమే సీబీఐ తన విధులు నిర్వర్తించి.. తనిఖీలు చేపట్టిందన్నారు.

2006లో రైల్వేశాఖలో టెండర్ల కేటాయింపుల్లో అవకతవకలు జరిగాయి. ఆ సమయంలో లాలూ రైల్వే మంత్రిగా పనిచేశారు. పూరీ,

తరువాయి 2లో

## సామర్థ్యం పెంపుదలపై తగిన శిక్షణ అవసరం

- నగర పరిశుభ్రతకు ప్రతిరోజు కార్యక్రమాలు నిర్వహించాలి
- స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యం
- దేశం మొత్తం పరిశుభ్రత
- స్వచ్ఛ సర్వేక్షన్‌లో 3వస్థానం పొందడం అభినందనీయం
- వాటర్, శానిటేషన్ ఫర్ అర్బన్ పూర్ కార్యక్రమాలు సంతృప్తికరం

- కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : ఏ సంస్థకైన సామర్ధ్యం పెంపుదలకు తగిన శిక్షణ అవసరమని జివియంసి కమిషనర్ హరినారా యణన్ పేర్కొన్నారు. స్థానిక ఫోర్ పాయింట్స్ హొటల్‌లో స్వచ్ఛ భారత్ - స్వచ్ఛ విశాఖపై వర్క్ షాపుకు ఆయన ముఖ్య అతిధిగా శుక్రవారం హాజరైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి నిరంతర శ్రమ, పర్యవేక్షణ అవసరంగా పేర్కొన్నారు. భారతదేశం మొత్తం 2019 నాటికి స్వచ్ఛభారత్‌గా రూపొందించడం స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యంగా వెల్లడించారు.

2017 లో విశాఖనగరం స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మూడవ స్థానం పొందడం పట్ల నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు అభినందనలు తెలిపారు. ఓడిఎఫ్ నగరంగా ధృవీకరణ, పున:ధృవీకరణ పొందిన నగరంగా విశాఖను

తరువాయి 2లో

### టేకిట్ ఈజీ



ఇప్పుడు వేసే జిమ్మిక్కులు పనికిరావు... ఎన్నికల సర్వేబృందాలని మచ్చిక చేసుకుంటేనే మనకు టిక్కెట్ వచ్చేది !!

## సింహాచలేశుని గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధం

సింహాచలం: సింహచలేశునికి భక్తులు గిరి ప్రదక్షిణ ద్వారా తమ మొక్కును చెల్లించుకునేందుకు రంగం సిద్ధమైంది. ఏటా ఆషాడ శుద్ధ చతుర్ధశి నాడు 32 కిలోమీటర్ల దూరం సింహ గిరులు చుట్టిరావడం ద్వారా తమ గిరి ప్రదక్షిణను భక్తులు పూర్తి చేసుకుంటారు. భక్తుల కోలాహలంగా పాల్గోనే ఈ ఉత్సవం కోసం విశాఖలో ప్రధాన రహదార్లపై ట్రాఫిక్ మళ్లిస్తారు. దాదాపు ఐదు లక్షల మంది భక్తులు గిరి ప్రదక్షిణలో పాల్గోంటారని అంచనా. ఆధ్యాత్మికం, ప్రకృతి పరిశీలన వంటి అంశాల మేళవింపుతో సముద్ర తీరం మీదుగా సాగే ఈ ప్రదక్షిణ వీరిలో కొత్త ఉత్సాహాన్ని నింపనుంది.



ఆషాఢ శుద్ద చతుర్ధశి నాడు ఏటా సింహాచలంలో గిరిప్రదక్షిణ అనవాయితీగా వస్తోంది. గత రెండు మూడేళ్లుగా గిరి ప్రదక్షిణకు గణనీయంగా భక్తులు పెరగడంతో అధికార యంత్రాంగం, స్వచ్ఛంద సంస్థలు విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నాయి. సింహాచలం శ్రీవరాహలక్ష్మీ నరసింహస్వామికి గిరి ప్రదక్షిణ ఒక భూ ప్రదక్షిణతో సమానమని భక్తుల నమ్మకం. భక్తితో పాటు ప్రకృతిని అస్వాదించే విధంగా అటు కొండలు, ఇటు సముద్ర తీరాన్ని సృశిస్తూ సాగే ప్రదక్షిణ ఇది.

స్వామివారిని స్వాంగ సుంద్రంగా అలంకరించి ప్రచారరథంలో అధిష్టింపజేసి ప్రత్యేకపూజలు నిర్వహించి గిరి తిరిగే 32 కిలోమీటర్లు రధయాత్ర నిర్వహించ

తరువాయి 2లో




# స్టీల్‌ప్లాంట్ ఎమ్.టి పరిక్ష వెంటనే ఆన్‌లైన్‌లో నిర్వహించాలి

## - డివైఎఫ్ఐ, సిఐటియు ధర్నా



విశాఖపట్నం : రద్దయిన విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్ మేనేజ్‌మెంట్ ట్రైనీ పరీక్షను తక్షణమే ఆన్‌లైన్ ద్వారా నిర్వహించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ), స్టీల్‌ప్లాంట్ సిఐటియు కమిటీల ఆధ్వర్యంలో స్టీల్‌ప్లాంట్ అడ్మిన్‌బిల్డింగ్ వద్ద, టిటిఐ జంక్షన్‌లో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం జరిగింది. ఈ నిరసన కార్యక్రమాన్ని ఉద్దేశించి డివైఎఫ్ఐ నగర నాయకులు యు.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ దేశంలో అత్యంత ప్రతిష్ట కలిగిన నవరత్న కంపెనీకి రిక్రూట్‌మెంట్ నిర్వహణలో అవినీతి, అక్రమాలు జరుగుతున్నా యాజమాన్యం నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం దుర్మార్గమని అన్నారు. జూన్ 25న మేనేజ్‌మెంట్ ట్రైనీ పోస్టులకు పరీక్ష నిర్వహించడంలో యాజమాన్యం పూర్తిగా వైఫల్యం చెందిందని ఆరోపించారు. ఒక ప్రైవేట్ ఏజెన్సీకి పేపరు తయారు, పరీక్షల నిర్వహణను అప్పగించడం వలన అవినీతి, అక్రమాలు జరిగాయన్నారు. దేశంలో అనేక పరీక్షలు లక్షల మందికి ఆన్‌లైన్ ద్వారా జరుపుతున్నా స్టీల్‌ప్లాంట్ రిక్రూట్‌మెంట్ టెస్ మాత్రం ఆఫ్‌లైను ద్వారా ఎందుకు జరుపుతున్నారని ప్రశ్నించారు. అంతేకాకుండా విశాఖపట్నంలో స్టీల్‌ప్లాంట్ పరిశ్రమ పెట్టుకుని ఇక్కడ పరీక్ష నిర్వహించకుండా, అన్ని రాష్ట్రాలలో పరీక్ష నిర్వహించడం విడ్డూరంగా ఉందన్నారు. దీనివలన కలకత్తాలో మాల్ ప్రాక్టీస్ సెంటర్‌లో అక్రమాలు జరిగాయని ఆరోపించారు. పరీక్ష నిర్వహించేటప్పుడు పరీక్ష పత్రాన్ని, సెంటర్లను యాజమాన్యం పరిశీలించకపోవడం, తప్పులు చేస్తున్న ఏజెన్సీపై కఠినమైన చర్యలు తీసుకోకపోవడం వెనుక రహస్యమేమిటో అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. 9వ తేదీన జరిగే జె.టి పరీక్షనైనా సక్రమంగా నిర్వహించాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు కృష్ణారావు, అభ్యర్థులు సందీప్, ప్రసాద్, వంశీలతో సిఐటియు నాయకులు అయోధ్యరాం, ఎన్.రామారావు, రామస్వామి, డి.సి.హెచ్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని మద్దతు తెలియజేసారు.

# 108 పాఠశాల బస్సులకు తనిఖీలు



మాకవరపాలెం ; నర్సీపట్నం రవాణా శాఖ కార్యాలయం పరిధిలో గల మండలాల్లోని 108 పాఠశాల బస్సులకు ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహించినట్లు నర్సీపట్నం రవాణా శాఖాధికారి శేషగిరిరావు అన్నారు. శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్ సమీపంలో నర్సీపట్నం- తాళ్ళ పాలెం రహదారిపై మోటార్ వెహికల్ కేసులు నమోదుచేసారు. ఈ సందర్భంగా ఆయన విజయభానుతో మాట్లాడారు. 125 బడి బస్సుల్లో 108 బస్సులకు ఫిటినెస్ పరీక్షలు నిర్వహించామని, వీటిలో 5బస్సులను సామర్థ్యం లేని కారణంగా సీజ్‌చేసినట్లు చెప్పారు. ద్విచక్ర వాహదారులు విధిగా హెల్మెంట్ ధరించాలని, లేకుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను రోడ్డులపై తిప్పరాదని సూచించారు.

# సింథియా కూడలిలో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం



సింథియా: మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిది సింథియా కూడలిలో ట్రాఫిక్ పోలీసులు వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలపై శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ సిబ్బంది ప్లకార్డులను ప్రదర్శించి ట్రాఫిక్ రూల్స్‌ను తెలియజేసారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సి.ఐ. యల్. భాస్కరరావు మాట్లాడుతూ వాహనచోదకులు వాహనాలకు సంబందించిన పత్రాలను తప్పనిసరిగా వెంట పెట్టుకోవాలని, మద్యం త్రాగి వాహనాలను నడప రాదని తెలిపారు. మైనర్ డ్రైవింగ్‌ను ప్రోత్సహించకూడదని, అలా చేయడం వలన తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.హెల్మెట్ లేకుండా వాహనాలను నడపడం చట్టరీత్యా నేరం అని అన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోవడం వలన ప్రమాదాలకు గురవుతారని, చివరకు ప్రాణాలను సైతం పోయే పరిస్థితి నెలకొంటుందని అన్నారు. తప్పని సరిగా నిబంధనలను పాటించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని కోరారు. నిబంధనలను పాటించనివారు ఎంతటి వారైన ఉపేక్షించేది లేదని వారికి జరిమానాలతో పాటు శిక్షలు కూడా తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మల్కాపురం ట్రాఫిక్ సి.ఐ.తో పాటు ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఓటరు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం

మాకవరపాలెం : ఈ నెల 1వతేదీ నుంచి 31వతేదీ వరకూ ఓటరు నమోదుపై ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ కె.రమామణి చెప్పారు. శుక్రవారం మాకవరపాలెంలో బూత్‌లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి, తప్పులుంటే అక్కడే సవరించాలని సూచించారు. 21ఏళ్ళు దాటినా ఓటరుగా నమోదు కాని వారి నుంచి డిక్లరేషన్ తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీటీ ప్రసాద్, ఆర్ఐ నరసింహమూర్తి, పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వనదుర్గమ్మ ఆలయంలో చండీయాగం



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరిపై వేంచేసిన వనదుర్గమ్మ వారి ఆలయంలో శుక్రవారం ఘనంగా చండీయాగం నిర్వహించారు. ఉదయం 9గం.లకు విఘ్నేశ్వరుని పూజా పుణ్యవచనం అనంతరం 11గం.లకు హోమంలో సుగంధ ద్రవ్యాలను వేసారు.అనంతరం భక్తులకు తీర్ద ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఆలయ అధికారులు భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు అరెస్ట్

రావులపాలెం : వర్గీకరణ సాధనకై ఎంఆర్‌పియస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణమాదిగ పిలుపు మేరకు గుంటూరులో జరిగే కురుక్షేత్ర మహాసభకు వెళ్తున్న ఎంఆర్‌పియస్ కార్యకర్తలను ఈతకోట టోల్‌ప్లాజావద్ద పోలీసులు అడ్డుకొని అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఎస్సై సి.హెచ్. విద్యాసాగర్ తెలిపిన వివరాలు ప్రకారం శుక్రవారం ఐ.పోలవరం, మురమళ్లకు చెందిన 38 మంది ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు బస్‌లో రావులపాలెం మీదుగా గుంటూరు వెళ్తున్న సమాచారం మేరకు శాంతిభద్రతల దృష్ట్యా ముందస్తు చర్యల్లో భాగంగా ఈతకోట టోల్‌గేట్ వద్ద వార్ని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. అనంతరం వారిని స్వంత పూచీకత్తుపై విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన

రావులపాలెం : మండల పరిధిలోని ప్రాధమిక ఆరోగ్య కేంద్రాల ధ్వర్యంలో సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రత , తీసుకోవలసిన జాగ్రత్తలుపై మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఎంపిపి కోట చెల్లయ్య మాట్లాడుతూ వ్యాధులు నివారణకు ముందు జాగ్రత్తచర్యలులో భాగంగా గ్రామాల్లో పారిశుధ్యం నిరంతరంగా నిర్వహించి పరిసరాలు పరిశుభ్రత పాటించాలని అన్నారు. ఈ సందర్భంగా పిహెచ్‌సి వైద్యాధికారులు డా॥యం.శైలజారాణి, అనంతరం వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మోదీతోనే దేశం అభివృద్ధి

## ఎమ్‌పి గోకరాజు గంగరాజు



రావులపాలెం : అవినీతి, అశ్రితపక్షపాతాలకు సుదూరంగా కేంద్రంలో ప్రధానమంత్రి మోదీ పరిపాలన సాగుతోందని, ప్రజా సంక్షేమ సామాజిక అభివృద్ధి ధ్యేయంగా పలు సంక్షేమ పథకాలను దేశప్రజలకు అందించిన ఘనత బిజెపి ప్రభుత్వానిదని నరసాపురం పార్లమెంటు సభ్యులు గోకరాజు గంగరాజు అన్నారు. శుక్రవారం రావులపాలెం మండలం పరిధిలోని ఊబలంక గామంలో నూతనంగా నెలకొల్పిన అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించడానికి వచ్చిన సందర్భంలో రావులపాలెంలో రాష్ట్ర బిజెపి పార్టీ కార్యవర్గ సభ్యులు, కొత్తపేట నియోజకవర్గ బిజెపి ఇన్‌చార్జ్ అయిన తమలంపూడి రామకృష్ణారెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత దేశంలో అవినీతి రహిత పరిపాలన మోదీ ఆధ్వర్యంలో నడుస్తోందని, అదేవిధంగా మోదీ ఆధ్వర్యంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో ప్రపంచ దేశాలుకు చెందిన ఎంతోమంది పారిశ్రామికవేత్తలు పెట్టుబడులు పెట్టడం ద్వారా ఈ ప్రాంతాలో వారి కార్యకలాపాలు సాగించుటకు క్యూకడుతున్నాయని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో పరిపాలనసాగిస్తున్న టిడిపి పార్టీతో బిజెపి పొత్తు రోజురోజుకు బలవవుతుండటంతో నూతనంగా ఏర్పడ్డ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పథకాలు ముందంజలో ఉన్నాయని. అదేవిధంగా రాష్టానికి స్మార్ట్ సిటీలును ఏర్పాటు చేయడంలోగానీ, పోలవరం వంటి ప్రాజెక్టులు చేపట్టడంలో కానీ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ రాష్టానికి అత్యధిక ప్రాధాన్యంఇస్తోందని తెలిపారు.

రాష్ట్రంలో బిజెపి బలీయమైన స్థితికి మోడి ఆధ్వర్యంలో చేరిందని, కేంధ్ర ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు సామాన్య ప్రజానీకానికి చేరువయ్యేవిధంగా కష్టించి పనిచేయాలని, రానున్న రోజుల్లో కూడా బిజెపియే మరింత బీలయమైనశక్తిగా అదికారంలోకి వస్తుందని అన్నారు. కష్టించే ప్రతినాయకునికి బిజెపి ప్రభుత్వంలో గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఊబలంక విగ్రహాన్ని అల్లూరి విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి గుర్రాల వెంకట్రావు, అసెంబ్లీ కన్వీనర్ చిన్నం వెంకట సత్యనారాయణరెడ్డి, మండల అధ్యక్షులు కర్రి సుబ్బారెడ్డి,, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి జనిపిరెడ్డి తాతారావు, భమిడిపాటి లక్ష్మీనారాయణ, గంధ్రోతు వీరగోవింరావు, పెన్మెత్స నరశింహరాజు, వీరభద్రరావు, విజయకుమార్, నరశింహమూర్తి, , బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# ప్రారంభమైన జీ20 సదస్సు

పాల్గొనడంపై సర్వత్రా ఆసక్తి నెలకొన్న విషయం తెలిసిందే. సదస్సుల్లో భాగంగా శుక్రవారం బ్రిక్స్ దేశాల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఒకరిపై ఒకరు ప్రశంసలు కురిపించుకున్నారు. తొలుత మాట్లాడిన ప్రధాని మోదీ.. చైనా నాయకత్వంలో బ్రిక్స్ నిర్వహణను అభినందించారు. అంతేగాక, ఈ ఏడాది చివర్లో చైనాలోని జియామెన్‌లో నిర్వహించే బ్రిక్స్ సదస్సుకు భారత్ పూర్తి మద్దతిస్తుందని తెలిపారు. ఉగ్రవాదంపై ప్రస్తావనలో పాకిస్తాన్‌పై మోదీ విరుచుకుపడ్డారు. వాతావరణ మార్పులు, ఉగ్రవాదంపై అంతర్జాతీయ పోరులో బ్రిక్స్ నాయకత్వం పాత్ర కీలకమైనదని, ఉగ్రవాదులకు నిధులిస్తూ, టెర్రరిస్టులకు తమ భూభాగంలో ఆశ్రయమిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మోదీ పిలుపునిచ్చారు. జీ-20 దేశాలు సైతం సమష్టిగా ఉగ్రవాదులు, వారికి అందుతున్న నిధులు, ఉగ్ర సంస్థలకు తమ భూభాగంలో ఆశ్రయమిస్తున్న వారి నడ్డివిరిచాలని అన్నారు. ఇందుకు జిన్‌పింగ్ స్పందిస్తూ, ఉగ్రవాదంపై పోరాడాలన్న భారత్ దృఢసంకల్పం అభినందనీయమని ప్రశంసించారు. ఆ తర్వాత చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ మాట్లాడుతూ.. ఉగ్రవాదంపై భారత్ పోరును ప్రశంసించారు. అంతేగాక.. ఆర్థిక, సామాజిక రంగాల్లో అభివృద్ధిని మెచ్చుకున్నారు. ముమ్ముందు కూడా మరింత వృద్ధి సాధించాలని కోరుకుంటున్నట్లు చెప్పారు. అయితే సమావేశం అనంతరం ఇరుదేశాధినేతలు కరచాలనం చేసుకొని కాసేపు ముచ్చటించుకున్నారు.

# రాష్ట్రపతికి జులై 23న వీడ్కోలు

ప్రణబ్ ముఖర్జీ.. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ, భాజపా నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వాలతో కలిసి పనిచేశారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన ప్రణబ్.. గతంలో విదేశీ వ్యవహారాలు, రక్షణ, ఆర్థిక మంత్రిగా పనిచేశారు. జులై 24న రాష్ట్రపతిగా ఆయన పదవీకాలం పూర్తవనుంది. ఈ నేపథ్యంలో అంతకు ఒకరోజు ముందుగా జులై 23న రాష్ట్రపతికి వీడ్కోలు ఇవ్వనున్నారు.

రాష్ట్రపతి పదవీకాలం పూర్తవడంతో తదుపరి రాష్ట్రపతి ఎంపిక కోసం ఎన్నికల కమిషన్ షెడ్యూల్ ఖరారు చేసింది. కాగా.. రాష్ట్రపతి ఎన్నికకు అధికార పక్షం నుంచి బిహార్ మాజీ గవర్నర్ రామ్‌నాథ్ కోవింద్, ప్రతిపక్షాల నుంచి లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకూమార్ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. జులై 17న రాష్ట్రపతి ఎన్నికలు జరగనున్నాయి. జులై 20న ఫలితాలు విడుదల చేయనున్నారు.

# చట్టప్రకారమే లాలూపై సీబీఐ దాడులు

రాంచిలోని రైల్వేస్‌లో హోటళ్లు నడుపుకొనేందుకు ప్రైవేటు వ్యక్తులకు లాలూ అక్రమంగా టెండర్లు కేటాయించినట్లు సీబీఐ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఇందుకుగానూ.. సదరు వ్యక్తులు లాలూ కుటుంబానికి రెండు ఎకరాల స్థలాన్ని రాసిచ్చినట్లు పేర్కొంది. ఈ మేరకు ఆరోపణలు రావడంతో దర్యాప్తు చేపట్టిన సీబీఐ.. లాలూ కుటుంబానికి చెందిన 12 ప్రాంతాల్లో సోదాలు చేసింది. దిల్లీ, పట్నా, రాంచీ, పూరి, గుడ్‌గావ్ ప్రాంతాల్లో తనిఖీలు చేపట్టింది.

ఈ వ్యవహారంలో లాలూ, ఆయన భార్య రబ్రీదేవి, కుమారుడు, బిహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వీ యాదవ్, రైల్వే మాజీ ఎండీ పీకే గోయల్, లాలూ అత్యంత సన్నిహితుడు ప్రేమ్‌చంద్ గుప్తా భార్య సరళ గుప్తాపై కేసులు నమోదు చేసినట్లు సీబీఐ వర్గాల సమాచారం.

# సింహచలేశుని గిరి ప్రదక్షిణకు సర్వం సిద్ధం

నున్నారు. శనివారం మధ్యా హ్నం రెండుగంటలకు అనువంశిక ధర్మకర్త కేంద్ర మంత్రి పూసపాటి అశోక గజపతి రాజు, తొలి పావంచా వద్ద ప్రచార రథంలో ఉన్నస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. దీనితో గిరిప్రదక్షిణ లాంఛనంగా ఆరంభమవుతుంది. రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు,జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యాక్రమానికి హాజరవుతారు.

# బాధితులకు సీఎం చంద్రబాబు సహాయం!

రూ.లక్ష ఆర్థిక సహాయం ప్రకటించారు. అగ్నిప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన విజయవాడ రాజేశ్వరీదేవిపేటకు చెందిన దుర్గారావుకు క్రీడల కోటాలో ఉద్యోగం ఇవ్వాలని అధికారులకు సూచించారు. కృష్ణాజిల్లా వత్సవాయి మండలం పోచవరం గ్రామానికి చెందిన కె.జయ కుటుంబ పరిస్థితులు వివరించగా చలించిన సీఎం చంద్రబాబు రూ. 4లక్షలు ఆర్థికసాయం ప్రకటించారు.

నందిగామకు చెందిన బత్తుల విజయలక్ష్మి కుడికాలికి శస్త్రచికిత్స చేసిన అనంతరం ఏర్పడిన సమస్యలను విన్నవించగా చికిత్స నిమిత్తం రూ.58వేలు ప్రకటించారు. బాధితురాలి చికిత్స పూర్తయ్యేదాకా ప్రభుత్వమే వైద్యఖర్చును భరిస్తుందని సీఎం ప్రకటించారు. సచివాలయం నుంచి ఇంటి వరకూ సురక్షితంగా చేర్చాలని అధికారులను ఆదేశించారు.

# సామర్థ్యం పెంపుదలపై తగిన శిక్షణ అవసరం

గుర్తించారని పేర్కొన్నారు. జివియంసి పరిధిలో గత సంవత్సర కాలంలో నూతనంగా 100 టాయిలెట్ కాంప్లెక్స్‌లను ఏర్పాటు చేశారని, 80 టయిలెట్ కాంప్లెక్స్‌లకు మరమ్మత్తులు నిర్వహించినట్లు వివరించారు. తడి-పొడి చెత్త సేకరణ-విభజన -కంపోస్ట్ తయారీకి కార్యాచరణ రూపొందించి చర్యలు తీసుకొంటున్నట్లు పేర్కొన్నారు.

వాటర్, శానిటేషన్ ఫర్ అర్బన్ పూర్ కంట్రీ డైరక్టర్ అఖీలేష్ గౌతం మాట్లాడుతూ విశాఖ నగరం 5వ స్థానం నుండి మూడవ స్థానం పొందడం పట్ల అభినందించారు. ప్రస్తుతం మూడవ స్థానం నుండి పై రెండు, ఒకటి స్థానాలు పొందడానికి జివియంసి నిర్వహిస్తున్న కార్యక్రమాలు ఉదాహరణగా పేర్కొన్నారు.కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రిత్వశాఖ 500 పట్టణాలలో మొదటి పదిస్థానాలు పొందిన నగరాలతో బాటు స్వచ్ఛత కోసం పాటుపడుతున్న మరో 5 నగరాలను ఎంపిక చేసి సందర్శన వర్క్‌షాపులను ఏర్పాటు చేసి ఉత్తమ కార్యక్రమాలను ఇతర నగరాలు అనుసరించడానికి విశాఖ నగరంలో వర్క్‌షాపు ఏర్పాటు చేసినట్లు వివరించారు. విశాఖ నగరం ఎలా స్వచ్ఛ విశాఖ సాధించింది, వారు నిర్వహించిన కార్యక్రమాలు, బెస్ట్ ప్రాక్టీసెస్ పట్ల ఇతర నగరాలు అనుసరించడానికి, అర్థం చేసుకోవడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. వర్క్‌షాపుకు 27 ప్రాంతాలనుంచి ప్రతినిధులు హాజరైనట్లు వివరించారు. అందులో ముఖ్యంగా ముంబాయి, బళ్ళారి, వారణాశి, తిరుపతి, ఈ రోడ్, జార్ఖండ్, తమిళనాడు ప్రాంతాల నుండి వచ్చినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, డా.యస్ జయరాంలు నగరంలో తడి-పొడి చెత్త సేకరణ, కంపోస్ట్ తయారీ, ప్లాస్టిక్‌తో రోడ్లు, తదితర అంశాల గురించిపవర్ పాయింట్ ప్రజెంటేషన్ గావించారు.

కార్యక్రమంలో అదనపు కమిషనర్లు జివివియస్ మూర్తి, యస్ యస్ వర్మ, ఎన్ మోహనరావు, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వై.మంగపతిరావు, అందరు జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు తదితరులు పాల్గొన్నారు. డబ్ల్యుఎస్‌యుపి ప్రాజెక్టు మేనేజర్ ఉదయ్ సింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జిఎస్‌టిపై అవగాహనలేమే అపోహలకు కారణం

చుట్టారన్నారు. ఇటువంటి పన్నుల విధానం ద్వారా విదేశీ పెట్టుబడులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు మార్గం సుగుమం అయ్యిందన్నారు. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ జిఎస్‌టి వల్ల స్వల్పకాలికంగా కష్ట, నష్టాలు ఎదురవుతున్నా దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఉంటాయన్నారు. ఈ పన్ను ద్వారా ఒకే జాతి, ఒకే పన్ను, ఒకే మార్కెట్ విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ఈ పన్ను విధానం వల్ల వర్తక, వాణిజ్య, పరిశ్రమలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. ఈ పన్ను విధానాన్ని అమలు పర్చేందుకు జిఎస్‌టి ఎంపవర్డ్ కమిటీతో పాటు ఒక కౌన్సిల్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకూ ఈ కౌన్సిల్ ఏకీకృతంగానే అన్ని నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. జిఎస్‌టి పన్ను విధానం ఎంతో ఉత్తమమైందని, దీన్ని విజయవంతంగా అమలు చేసేందుకు అన్ని వర్గాల ప్రజలు, వ్యవస్థలు సహకరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ జిఎస్‌టిపై తొలుత చార్టెట్ ఎకౌంట్లకు అవగాహన కల్పిస్తే, వారి ద్వారా ప్రజలకు అవగాహన కల్పించే పరిస్థితులు ఏర్పడతాయన్నారు. రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధిశాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో సుమారు 160దేశాలు జిఎస్‌టి విధానాన్ని అమలు చేస్తున్నాయని, దేశంలో ఆర్థిక సంస్కరణలకు ఈ పన్ను విధానం ఎంతో దోహదపడుతుందన్నారు.

ఈ అవగాహన సదస్సుకు అధ్యక్షత వహించిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు ఈ పన్ను విధానాన్ని అమలు పర్చేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇతర దేశాల్లో సుమారు 80శాతం మంది పన్నులు కడుతుంటే మన దేశంలో కనీసం 20శాతం మంది కూడా పన్నులు చెల్లించడం లేదన్నారు. జిఎస్‌టి అమల్లోకి రావడం వల్ల ఉన్నత వర్గాల వారీగా పన్నులు చెల్లించే పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు.

సెంట్రల్ జిఎస్‌టి కమిషనర్ బి.హరేరామ్ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ ప్రాసెస్ ప్రారంభమైందని, పన్ను పరిధిలోకి వచ్చే సంస్థలు అన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

స్టేట్ ట్యాక్సు జాయింట్ కమిషనర్ కె.నాగేంద్ర మాట్లాడుతూ రాష్ట్రంలో 2.40 లక్షల వ్యాపార సంస్థలు వుండగా, ఇప్పటికే 2.20 లక్షలు జిఎస్‌టి పరిధిలోకి వచ్చాయన్నారు. విశాఖపట్నంలో నున్న 28వేల సంస్థల్లో 20వేల 400 సంస్థలు జిఎస్‌టి పరిధిలోకి వచ్చాయన్నారు.

ఈ అవగాహన సదస్సులో జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని, ఎంవివిఎస్.మూర్తి, పివిఎన్.మాధవ్, రామకృష్ణబాబు, విష్ణుకుమార్‌రాజు, పిజివిఆర్.నాయుడు, పల్లా శ్రీనివాసరావు, పీలా గోవింద సత్యనారాయణ, బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల రమేష్‌బాబు, అనిత, జాయింట్ కలెక్టర్ జి.సృజన తదితరులతో పాటు అన్ని వ్యాపార సంస్థలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనె-ఆంధ్రా యూనివర్శిటీ సంయుక్త నిర్వహణలో

# 20రోజుల స్వల్పకాలిక ఫిల్మ్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

## జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్



విశాఖపట్నం: కేంద్ర సమాచార ప్రసార శాఖ చొరవతో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనె-ఆంధ్రా యూనివర్శిటీ సంయుక్త నిర్వహణలో 20రోజుల స్వల్పకాలిక ఫిల్మ్ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు, ఈ మేరకు ఆంధ్రా యూనివర్శిటీ నుండి కూడా ప్రకటన వెలువడినట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. డిజిటల్ సినిమాటోగ్రఫీ, ఏక్టింగ్, స్క్రిప్ట్ రైటింగు, ఫిల్మ్ అప్ర సియేషన్, ఫిల్మ్ క్రిటిసిమ్ మరియు జర్నలిజం విభాగాలలో కోర్సుల నిర్వహణ జరుగుతుందన్నారు. దరఖాస్తులు, ఫీజుల వివరాలు ఆంధ్రాయూనివర్శిటీ వెబ్‌సైట్ నందు పొందుపర్చడం జరిగిందన్నారు. పూర్తి చేసిన దరఖాస్తులు ఈనెల 25వతేదీ లోగా ఆంధ్రాయూనివర్శిటీలో అంద జేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రథమంగా నవ్యాంధ్రలో నిర్వహించే ఈ కోర్సులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సాయం కాలం నిర్వహించే ఈ కోర్సులకు ఫిల్డ్ అండ్ టీవీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, పూనే నుండి నిష్టాతులైన అధ్యాపకులు, టివి, చలనచిత్ర నిర్మా ణానికి సంబం ధించిన కెమెరాలు, ఇతర అనుబంధ పరికరాలతో వచ్చి తరగతులు నిర్వహిస్తా రని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సదవ కాశాన్ని యువత సద్వినియోగం చేసు కోవాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ కుమార్ తెలిపారు.

# మద్యం పాలసీ జీవో కాపీలు దగ్ధం



అనకాపల్లి : నూతన మధ్యం పాలసీ ని రద్దు చేయాలని కోరుతూ అఖిలపక్ష పార్టీ లు ఆధ్వర్యంలో అనకాపల్లి 4రోడ్లు జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ప్రభుత్వం నూతనంగా విడుదల చేసిన జీవో కాపీని దగ్ధం చేశారు. సిపిఎం నాయకులు ఎ. బాలకృష్ణ, ఎం. భాస్కరరావు, కర్రి అప్పారావు, బుద్ధ శ్రీనివాసరావు, సిపిఐ పార్టీ జిల్లా నాయకులు వై .ఎన్ .భద్రం ,వైఎస్ఆర్‌సిపి యువజన సంఘం అధ్యక్షులు జాజుల రమేష్ , మాట్లాడుతూ ప్రభుత్వం దొడ్డి దారిన జివో తీసుకు వచ్చి మద్యం షాపు ఏర్పాటుకు అనుమతులు ఇవ్వడం అన్యాయమన్నారు. మహిళలు ఆందో ళనను గౌరవించి జనావాసాల్లో మద్యం షాపులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేకుంటే రాబోయే ఎన్నికల్లో మహిళలు ఆగ్రహానికి గురి కావలసి ఉంటుందని హెచ్చరించారు. జివో రద్దు చేసే వరకు అఖిల పక్ష పార్టీల పోరాటం ఆగదన్నారు. ముందుగా పెద్దయెత్తున నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో ఎఐటియుసి కార్యదర్శి కోన. లక్ష్మణ ,రైతు సంఘం నాయకులు కోరిబిల్లి శంకరరావు , వైఎస్ఆర్‌సిపి నాయకులు వేగి.త్రినాద్ ,ఆళ్ళ రామచంద్ర రావు ,సీమంధ్ర బీసీ సంఘం నాయకులు బొట్ట.చిన్ని ,ప్రజా రాజకీయ వేధిక నాయకులు సురేష్ ,వికలాంగుల సంఘం నాయకులు నూక అప్పారావు ,వైఎస్ఆర్‌సిపి నాయకులు బి శ్రీనువాసు రావు , గంటా శ్రీరామ్ ,పాల్గొన్నారు

# పార్కుల అభివృద్ధికి ఆర్‌డబ్ల్యుఏలు ముందుకు రావాలి

## - కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం : రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు, కాలనీ వాసులు పార్కుల అభివృద్ధికి ముందుకు రావాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. జోన్-1 దయాల్‌నగర్ వద్ద పార్కు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని శుక్రవారం క్షేత్ర పర్యటన సందర్భంగా ఆదేశించారు.పచ్చదనం పెంపొందించ డానికి, కాలనీ వాసులకు ఆహ్లాదం పెంచడానికి పార్కులు దోహదపడతాయని పేర్కొన్నారు. దయాల్‌నగర్ పార్కును సత్వరం అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు.విశాఖ వాసులు, రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్లు పార్కుల ప్రతిపాదన అంచనా వ్యయంలో 33 శాతం చెల్లిస్తే పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.పర్యటనలో వుడా విసి పి.బసంత్ కుమార్, ఇ.ఇ రామమూర్తి, జోనల్ కమిషనర్ సత్యవేణి, పట్టణ ప్రణాళిక డిసిపి రామక్రిష్ణ జోనల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# *13వ వార్డు, 38వ వార్డు కార్యాలయాలలో ఓటరు నమోదు దరఖాస్తులు సమర్పించాలి*

*ఉత్తర నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి మరియు అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి*

విశాఖపట్నం : ఓటర్ల నమోదు స్పెషల్ క్యాంపెయిన్ డే లో భాగంగా జూలై 9 తేది ఆదివారం అన్ని పోలింగ్ బూత్ కేంద్రాల వద్ద బూత్ లెవెల్ అధికారులు ఉంటారని తెలిపినట్లు 23 విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం ఓటర్ల నమోదు అధికారి మరియు అదనపు కమిషనర్ (జనరల్) జివివియస్ మూర్తి పేర్కొన్నారు.

కానీ 13 వ వార్డులో గల వి.టి కాలేజీఇ బి.వి.కె కాలేజీ, 38వ వార్డు లో గల గవర్నమెంట్ ఐ.టి.ఐ కాలేజీ కంచరపాలెం లలో ఉన్న పోలింగ్ కేంద్రాల వద్ద పరీక్షలు జరుగుతున్నందున ఆయా పోలింగ్ బూత్‌లకు చెందిన అభ్యర్ధులు సంబమధిత వార్డు కార్యాలయాలలో ఓటరు నమోదు దరఖాస్తులు సమర్పించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతిపౌరుడు ఓటు నమోదు చేసుకోవలసినదిగా కోరారు. 21 సంవత్సరాలు నిండిన, ఇంతవరకు ఎక్కడ ఓటు హక్కు లేనివారు ఫారం-6 దరఖాస్తు, వయసు ధృవీకరణ పత్రం, నివాస ధృవ పత్రం తో బాటు ఏ ఇతర నియోజక వర్గంలో వారికి ఓటు హక్కు లేనట్లు అనెగ్జరు-3 డిక్లరేషన్ జత చేసి అందజేయాలని కోరారు.

ఈ మార్పును గమనించి ఓటు నమోదు చేసుకోవాలని ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# ఎటువంటి మెడికల్ ఇబ్బంది కలిగిన క్రింది నెంబర్లు సంప్రదించండి

సింహాచలం : సింహాద్రినాధుని గిరిప్రదక్షణ సందర్భంగా భక్తుల సౌకర్యర్ధం దిగువ తెలిపిన అంబులెన్స్ నెంబర్లుకు సంప్రదించగలరని కార్యనిర్వాహణాధికారి కోడూరి అచ్చుత రామచంద్రమోహన్ , డిప్యూటీ సివిల్ సర్జన్ ఆర్ హెచ్ సి సింహాచలం వారు తెలిపారు. అపోలో హాస్పటిల్ చిన్నగదిలి మెడికల్ క్యాంప్, అంబులెన్స్ 0891-2727272, 2867777, 9848378509, కొండపైన రిసెప్షన్ 9885838032; ఓమిని ఆర్కే అప్పుఘర్ మెడికల్ క్యాంప్, అంబులెన్స్ 8008904323, 4318,4339; కేర్ హాస్పటిల్ తొలిపావంచా మెడికల్ క్యాంప్ , అంబులెన్స్ 0891-3067000,9989211153; మైక్యూర్ హాస్పటిల్ విశాలాక్షినగర్ మెడికల్ క్యాంప్, అంబులెన్స్ 8886651500; ఎస్ ఆర్ హాస్పటిల్ గోశాల మెడికల్ క్యాంప్, అంబులెన్స్ 81427761111, 9160571333; క్వీన్స్ ఎం ఆర్ ఐ హాస్పటిల్ అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద సీతమ్మధార 9949214888, సురక్ష హెల్త్ పార్క్ హాస్పటిల్ కస్తూరి కల్యాణమండపం వద్ద ఎన్ ఏ డి మెడికల్ క్యాంప్ 8096611234, గీతం హాస్పటిల్ కొండపైన బస్టాండ్ మెడికల్ క్యాంప్, అంబులెన్స్ 9866272040, ప్రధమ మల్టీస్పెషాలిటీ హాస్పటిల్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వెంకోజీపాలెం వద్ద మెడికల్ క్యాంప్ అంబులెన్స్ 7095774455, పినాకిల్ హాస్పటిల్ చిన్నగదిలి మెడికల్ క్యాంప్, హాస్పటిల్ 0891-3099999, 3099988. అదేవిధంగా సివిల్ సర్జన్స్ కొండక్రింద టీం (1) డాక్టర్ వి సుమామని 9490321699, జికె పుష్పరాజు ఎంపీహెచ్‌ఎస్ 8978256309, టీం (2) డాక్టర్ వి శ్రావ్య 9652883765, సువర్ణకుమారి ఎంపీహెచ్ ఏ 9490027318, టీం (3) డాక్టర్ వై మురళీధర్ బృందం .

పెదగదిలి డాక్టర్ వి కావ్య 8106539844, జి గాంగాభివాని ఎంపీహెచ్ ఏ 8106565760, అప్పుఘర్ డాక్టర్ ఈ విజేత 9490362798, ఎం ఆర్ సాక్షి ఎంపీహెచ్ ఏస్ 84647837551. డాక్టర్ పివిఆర్ పాత్రుడు అప్పుఘర్ 9490624559, వెంకోజీపాలెం డాక్టర్ జి రాంకుమార్ 9866017362, వి కృష్ణకుమారి ఎంపీహెచ్ ఎస్ 9490136642, మాధవధార డాక్టర్ డి చంద్రలేఖ 7799998811, బి శ్రీనివాసరావు ఎంపీహెచ్ ఎస్ 9492360365, ఓ అరుణకుమారి ఎపిఎంహెచ్ ఏ 7386912901, ఎన్ ఏ డి జంక్షన్ నియర్ స్పెన్సర్స్ డాక్టర్ వి మనిషా 8801608333, జి శ్రీనివాసరావు ఎంపీహెచ్ ఎస్ 9492246238, జి విజయకుమారి ఎంపిఎంహెచ్ ఏ 8341199188, కుమారికల్యాణ మండపం డాక్టర్ వై విశ్వ 9491129563, ఎస్ రమాబాయ్ ఎంపీహెచ్ ఎస్ 9441919412, కొండపైన డాక్టర్ ఎం శివలక్ష్మీ 8989758264, వైకె శ్రీనివాసరావు 9390127836, రాంబమని ఎంపీహెచ్ ఏ 8374731521, మొబైల్ బృందాలు డాక్టర్ ఎంపీ జగదీశ్వరరావు అండ్ స్టాఫ్ 9440191120, డాక్టర్ కె మల్లీశ్వరరావు అండ్ స్టాఫ్ 7337527925.

## నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశాన్ని

# విజయవంతం చేయాలి



అచ్యుతాపురం: యలమంచిలిలో ఈ నెల 12న నిర్వహించే నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేయాలని యలమంచిలి ఎమ్‌ఎల్‌ఏ పంచకర్ల రమేస్‌బాబు అన్నారు. శుక్రవారం అచ్యుతాపురంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులతో సమావేసమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యలమంచిలిలో జరిగే కార్యకర్తల సమావేసానికి రాష్ట్ర మంత్రులు హాజరౌతారని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాలు, పార్టీ విదానాలపై మాట్లాడటం జరుగుతుందన్నారు. అంతకు ముందు స్థానిక గురుకుల పాఠశాలను సందర్శించారు. ఈ సమావేశానికి సర్పంచులు, ఎమ్‌పిటిసిలు, పార్టీ కార్యకర్తలు అదిక సంఖ్యలో హాజరయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, అచ్యుతాపురం ఎమ్‌పిపి చేకూరి శ్రీనివాసరాజు, మునగపాక ఎమ్‌పిపి ఆడారి మంజూ, జెడ్‌పిటిసి జనపరెడ్డి శ్రీనివాసరావు, పార్టీ సర్పంచులు, ఎమ్‌పిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేపు తుదివిడత చందన సమర్పణ



సింహాచలం : సింహగిరీశుని తుదివిడత (నాలగవ విడత) చందన సమర్పణకు సన్నాహాలు పూర్తీ. ఇందుకు సంబందిం చందనంను ఇప్పటికే అరగదీత పూర్తీ అయింది. ఆ చందనంలో సుగంధ ద్రవ్యాలను స్థానాచార్యులు తీపి రాజగోపాల్ , అర్చక స్వాములు శుక్రవారం కలపటం జరిగింది. స్వామివారికి ఆషాడ పౌర్ణమిరోజు అంటే ఆదివారం తెల్లవారు ఝామున తుదివిడత చందన సమర్పణ జరుగుతుంది. . అలనాడు దుగ్గన బోయెడు స్వామి గాయానికి పూసిన గంధంలో వాడిన సుగంధ ద్రవ్యాలను, వన మూలికలను నేటికీ కలపడం విశేషం. ఇలా అక్షరతృతీయ నాడు (నిజరూపదర్శనం రోజు), వైశాఖ, జ్యేష్ట, ఆషాఢ పౌర్ణములతో కలుపుకొని నాలుగు విడతలుగా 12 మణుగుల శ్రీగంధాన్ని (సుమారు 500 కేజీలు) స్వామిపై పూతగా వేయటం జరుగుతుంది. అప్పుడు చందన స్వామివారు నిండుకుండలా సర్వన్గా సుందరంగా భక్తులకు మరలా వచ్చే నిజరూప దర్శనం ముందురోజువరకు దర్శనం ఇస్తారు అని ఆలయ వైదిక వర్గాలు తెలిపాయి.

# డయల్ యువర్ యూనివర్సిటీ నిర్వహణ

## విద్యార్థుల సందేహాలకు సమాధానమిచ్చిన రిజిస్ట్రార్



*డయల్ యువర్ యూనివర్సిటీలో సమాధానాలిస్తున్న రిజిస్ట్రార్*

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో శుక్రవారం ఉదయం డయల్ యువర్ యూనివర్సిటీ కార్యక్రమం నిర్వహిం చారు. విద్యార్థులు ఫోన్‌లో అడిగిన సమస్యలు, సందేహాలకు వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.ఉమా మహేశ్వరరావు సమాధాన మిచ్చారు. ప్రవేశాలు, ఆర్‌సెట్, పరీక్షలు, ఫలితాలకు సంబంధిం చిన పలు సందేహాలు విద్యార్థులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. కార్యక్రమంలో దూరవిద్య సంచాలకులు ఆచార్య బి.మోహిని, ప్రవేశాల సంచాలకులు ఆచార్య కె.రాజేంద్ర ప్రసాద్, డీన్‌లు పుల్లారావు, నిరంజన్, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# లైజన్ అధికారిగా ఆచార్య పి.విశ్వనాధం

## ఉత్తర్వులు విడుదల చేసిన ఏయూ



విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం పరిపాలనా శాఖ, బిసి ఉద్యోగులకు మధ్య అనుసంధానంగా లైజన్ అధికారిగా ఏయూ కామర్స్ మేనేజ్‌మెంట్ విభాగ ఆచార్యుడు పి.విశ్వనాధం నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో ఆచార్య విశ్వనాధం ఏయూ ఆర్ట్స్ కళాశాల హాస్టల్స్ చీఫ్ వార్డెన్‌గా సేవలు అందించారు. వర్సిటీ పరిపాలనా వ్యవస్థకు బిసి ఉద్యోగులకు మధ్య వారధిగా నిలుస్తూ ఉద్యోగాల సంక్షేమానికి కృషిచేసే విధంగా లైజన్ అదికారిగా ఆచార్య విశ్వనాధంను నియమించారు. ఈ సందర్భంగా ఆచార్య విశ్వనాధంను వర్సిటీ ఆచార్యులు, అధికారులు అభినందించారు.

# అక్రమంగా నిర్మిస్తున్న భవనం

## - ప్రభుత్వ భూమిలో దర్జాగా నిర్మాణాలు - చోద్యం చూస్తున్న దిబ్బపాలెం విఆర్వో



అనకాపల్లి : దిబ్బపాలెం గ్రామ ప్రభుత్వ భూమిలో దర్జాగా అక్రమ నిర్మాణాలు చోటుచేసుకుంటున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు, అండదండలతో నిర్మాణాలు సాగుతున్నాయని విమర్శలు వ్యక్తమవు తున్నాయి. పగలు నిర్మాణం జరగకపోయినా రాత్రులుమాత్రం జోరుగా ఈ అక్రమ నిర్మాణాలు జరుగుతుండటం గ్రామస్తులలో విమర్శలకు దారితీస్తుంది. ప్రజా ప్రతినిధులు అధికారుల అండదండలు లేకుండా ఈ నిర్మాణాలు జరిగే అవకాశం లేదని అంటున్నారు. సర్వే నెంబరు 135 దిబ్బపాలెం కోలనీ పరిధిలో ప్రభుత్వ భూమి ఉంది. గత నెల రోజులుగా అదే ప్రాంతానికి చెందిన కాండ్రేగుల చంద్రకళ అనే మహిళ ఈ అక్రమ నిర్మాణానికి పాల్పడుతుంధి. ఇప్పటికీ పునాదులు నిర్మాణం కూడా పూర్తి అయిన విఆర్వో మణికంట గాని ఇతర ప్రజా ప్రతినిధులు గాని స్పందించకపోవడం విశేషం. ఈమెను చూసి మరికొంతమంది ప్రభుత్వ భూమిలో నిర్మాణం చేసే ఆలోచనలో పడ్డారు. దీనిపై విఆర్వోను వివరణ కోరడం జరిగింధి. అయితే ఆపాలని ఆదేశించడం జరిగిందని అయినా అక్కడ నిర్మాణ దారులు వారి పని వారు చేసుకుపోతున్నారని త్వరలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి అక్రమ నిర్మాణాలు తొలగిస్తామని ప్రకటిస్తున్నారు. అయితే ఈ నిర్మాణాల వెనుక అధికార పార్టీకి చెంధిన మండల ప్రజా ప్రతినిధి హస్తం కూడా ఉందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధిని ఉత్సవ విగ్రహాన్ని చేసి యద్దేశ్చగా అక్రమ నిర్మాణాలకు పాల్పడటం విశేషం. ఏది ఏమైనా ప్రభుత్వ భూమిని దర్జాగా కబ్జాచేసి అక్రమ నిర్మాణానికి యద్దేశ్చగా పాల్పడటం విశేషం.

# *ఇంజనీరింగ్ కళాశాల ఫ్యాకల్టీ ఛైర్మన్‌గా ప్రసాదబాబు*



*ప్రసాద బాబుకు ఉత్తర్వులు అందిస్తున్నవీసీ*

విశాఖపట్నం : ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ఫ్యాకల్టీ చైర్మన్‌గా ఆచార్య ఎం.ఎస్ ప్రసాదబాబు నియమితు లయ్యారు. శుక్రవారం ఉదయం ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో ప్రసాద బాబుకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు.ప్రస్తుతం ప్రసాద బాబు ఏయూ ఇంజనీరింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

చిత్రభాను 7లో

శ్రీ వరాహలక్ష్మీ నృసింహస్వామివారి దేవస్థానం.. సింహాచలం.. విశాఖపట్నం జిల్లా
ఆర్.సి.నెం.జి4/1588/2014, తేది. 02.06.2017
ఫోన్: 2764949, సెల్ నెం.
టెండరు ప్రకటన

శ్రీ వరాహలక్ష్మి నృసింహస్వామి వారి దేవస్థానం, సింహాచలం శ్రీ స్వామివారి శ్రీ కృష్ణాపురం గోశాల నందు గల గోవులకు అవసరమగు వరిగడ్డిని తమ స్వంత ఖర్చులతో శ్రీ స్వామి వారి గోశాలకు చేర్చి కుప్ప(వామి) వేసి దేవస్థానం వారికి అప్పగించుటకు సీల్డు కొటేషన్లు కోరడమైనది. కొటేషన్‌దార్లు వరిగడ్డి కేజి ఒక్కంటికి మరియు టన్ను ఒక్కంటికి ధర పేర్కొనవలెను. టెండరు షెడ్యూలు దేవస్థానం కార్యాలయం పనిచేయు వేళల్లో తేది. 17.07.2017 నుండి 19.07.2017 రూ.॥ 100/-లు చెల్లించి పొందవచ్చును. ప్రధమ ధరావత్తుగా రూ॥10,000/-లును కార్యనిర్వహణాధికారి, సింహాచలం దేవస్థానం వారి పేరున డి.డి. తీసి టెండరు షెడ్యూలుతో పాటు జత చేయవలెను. పూర్తి చేసిన టెండర్లును తేది. 25.07.2017 ఉదయం 10.00 గం॥ల నుండి మధ్యాహ్నం 3.00 గం॥ల వరకు స్వీకరించబడును. మరియు అదేరోజు సా॥ 3.30 ని॥లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో కాని లేదా వారి అథరైజ్డ్ ఏజెంట్లు సమక్షములో తెరువబడును.

సం/- కె. రామచంద్రమోహన్
కార్యనిర్వహణాధికారి

# విజయభాను

సంపాదకీయం

## బాధ్యత పెద్ద దేశాలదే

ఆయుధ పోటీ పెరుగడానికి పెద్ద దేశాల వైఖరే కారణం. అమెరికా, రష్యాల ఆయుధ సంపత్తిని చూసి చైనా తనను తాను బలోపేతం చేసుకుంటున్నది. చైనా ఆయుధ పాటవానికి దీటుగా భారత్ జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇట్లా పెద్ద దేశాల మధ్య మొదలైన ఆయుధ పోటీ వల్ల ఇతర దేశాలు అనివార్యంగా అణ్వస్త్రాలను తయారు చేసుకోకతప్పడం లేదు. దీనికి అంతూపొంతూ ఉండదు. అందువల్ల నిరాయుధీకరణ పెద్ద దేశాల నుంచి మొదలు కావాలె. పెద్ద దేశాలు అంతకంతకూ అత్యాధునికఆయుధాలు పెంచుకుంటూ, ఇతర దేశాలకు నీతులు చెప్పడంవల్ల ఫలితం ఉండదు.

ఖండాంతర క్షిపణిని పరీక్షించినట్టు ఉత్తర కొరియా ప్రకటించడం మళ్ళా ప్రచ్ఛన్న యుద్ధ పరిస్థితులు నెలకొన్నాయనే ఆందోళన కలుగుతున్నది. ఇప్పటికే అణ్వస్త్ర ప్రయోగాలు చేసిన ఉత్తర కొరియా తమ క్షిపణి వ్యవస్థను అంతకంతకూ పెంచుకుంటూ పోతున్నది. అమెరికా కూడా ఉత్తర కొరియా ఖండాంతర క్షిపణిని పరీక్షించినట్టు ధ్రువీకరించింది. అయితే ఉత్తర కొరియా క్షిపణికి బిగించే స్థాయిలో అణ్వస్త్రాన్ని తయారు చేసుకున్నదా అనే అనుమానం మాత్రం ఇంకా ఉన్నది. ఉత్తర కొరియా మాత్రం తాము వ్యూహాత్మక ఆయుధ పాటవాన్ని పూర్తిగా సంతరించుకున్నట్టు ప్రకటించింది. పరిణతి చెందిన రాజకీయ వ్యవస్థలేని ఉత్తర కొరియా వంటి చిన్న దేశం అణ్వస్త్ర దేశంగా మారడం ప్రమాదకరమే. అయితే ఇందుకు ఆ ఒక్క దేశాన్ని నిందించి ఫలితం లేదు. పొరుగునే ఉన్న చైనా సహాయం లేకుండా ఉత్తర కొరియా అణ్వస్త్రాలను, ఖండాంతర క్షిపణులను పరీక్షించడం అయ్యేపని కాదు. అందుకే ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష వార్త వెలువడిన వెంటనే అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనాను దుయ్యబట్టారు. ఉత్తరకొరియాపై చైనా ఒత్తిడి తేవడం లేదనేది ట్రంప్ ఆరోపణ. ఈ ఏడాది మొదటి మూడు నెలల్లో ఉత్తర కొరియాతో చైనా వాణిజ్యం నలభై శాతం పెరిగిందని ట్రంప్ ఆరోపించారు. కానీ చైనా మాత్రం ఉత్తర కొరియాపై ఆంక్షలను అమలు చేస్తున్నట్టు చెబుతున్నది. ట్రంప్ అధికారానికి వచ్చిన నాటి నుంచి చైనాపై ఒత్తిడి తేవడం, ఉత్తర కొరియాను బెదిరించడం అనే ద్విముఖ వ్యూహం అనుసరించారు, కానీ ఫలితం ఇవ్వలేదు. ఉత్తర కొరియా ఆయుధ పాటవం ప్రపంచానికి ప్రమాదం కనుక, ఇప్పుడు ప్రపంచమంతా ఏకమై ఉత్తర కొరియాను కట్టడి చేయాలని ట్రంప్ పిలుపునిస్తున్నారు.

ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో అమెరికా, సోవియెట్ యూనియన్ భారీగా అణ్వస్త్రాలు సమకూర్చుకోవడంతో ఒకరిపై మరొకరు దాడి చేసుకునే పరిస్థితి లేకుండా పోయింది. ప్రచ్ఛన్న యుద్ధం ముగిసిందని అనిపించినా, ఇంకా కొనసాగుతూనే ఉన్నది. అఫ్ఘానిస్థాన్‌లోని సోవియెట్ అనుకూల ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాలిబన్లను సృష్టించడం కూడా ఇటువంటిదే. దక్షిణ కొరియాలో అమెరికా సైనిక స్థావరం ఉన్నది. సమీపంలోనే జపాన్ ఉన్నది. కొంచెం దూరంగా ఆస్ట్రేలియా ఉన్నది. దక్షిణ చైనా సముద్రంలోని చిన్న దేశాలను అమెరికా రెచ్చగొడుతూనే ఉన్నది. ఈ నేపథ్యంలో చైనా కూడా ఉత్తర కొరియాను బలోపేతంగా చేసి సవాలు చేస్తున్నది. ఇక్క డ ఏ ఒక్క పక్షానిది తప్పు లేదా ఒప్పని కాదు. రెండు పక్షాలూ ఉత్తర, దక్షిణ కొరియాలను పావులుగా వాడుకుంటున్నాయి. అమెరికా, చైనా ఒక్క ఉత్తర కొరియాపైనే కాకుండా తూర్పు ఆసియాలో ఉద్రిక్తతను తగ్గించడానికి ఒక అవగాహన కు వస్తే తప్ప కొరియా సమస్య పరిష్కారం కాదు.

అమెరికా, చైనా వంటి పెద్ద దేశాలు కొరియా సమస్యకే పరిమితం కాకుండా, ప్రపంచమంతటా అణ్వస్త్రవ్యాప్తి, నిరాయుధీకరణపై కూడా చర్చలు జరుపడం అవసరం. ఒక్క ఉత్తర కొరియా మాత్రమే కాదు, అనేక దేశాలు అణ్వస్త్ర పాటవం కోసం ప్రయత్నిస్తున్న కాలమిది. శత్రు దాడి ఎప్పుడు ఏ రూపంలో సాగుతుందో తెలువనప్పుడు, అంతర్జాతీయ వ్యవస్థలో ఒక పద్ధతి అంటూ లేనప్పుడు, ఏ దేశమైనా భద్రతారాహిత్యంతో ఆయుధ సంపత్తిని సమకూర్చుకుంటుంది. ఎంత చిన్నదేశానికైనా భద్రత ఉంటుందనే పూచీ ఉన్నప్పుడు, ఆయుధ పోటీ తగ్గుతుంది. అందువల్ల ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ వేదికలను బలోపేతం చేసి, చర్చల ద్వారా విభేదాలను పరిష్కరించుకోవడాన్ని ప్రోత్సహించాలె. ప్రపంచ మంతా అణ్వాయుధాలు పేరుకుపోయి ఉన్నాయి. ఏ చిన్న ఘర్షణ జరిగినా అది భారీ యుద్ధంగా పరిణమించవచ్చు. అణుయుద్ధంగా మారి మానవాళి మనుగడకే ముప్పు ఏర్పడవచ్చు. ఈ మారణహోమాన్ని నిరోధించవలసిన బాధ్యత పెద్ద దేశాలదే.

## కోనసీమ ముద్దుబిడ్డ సర్గీయ కళావెంకటరావు

రావులపాలెం : కోనసీమ ముద్దుబిడ్డ సర్గీయ కళావెంకటరావు కోనసీమకు చేసిన సేవలు నిరుపమానమని జడ్‌పి ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం సర్వీయ కళా వెంకటరావు 117 వ జయంతి పురస్కరించుకొని పి. గన్నవరం కు చెందిన టి.బి.కె.ఓ. ఆర్గనైజింగ్ సేవాసంస్థ అధ్యక్షుడు , వై.యస్.ఆర్.సి.పి రాష్ట్ర కార్యదర్శి అడ్డగళ్ల శ్రీరామ్ ఆధ్వర్యంలో రావులపాలెం సెంటర్‌లో గల సర్గీయ కళావెంకటరావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న జెడ్.పి. ప్రతిపక్షనేత సాకా ప్రసన్నకుమార్ మాట్లాడుతూ ఒక దీవిగా ఉండే కోనసీమను జనజీవనస్రవంతిలో కలిపే విధంగా పాటుపడటమే కాకుండా అఖిలభారత కాంగ్రెస్‌పార్టీ జనరల్‌సెక్రటరీగా, ఉమ్మడిరాష్ట్రాల మంత్రివర్యులుగా ఆయన కోనసీమకు చేసిన సేవలు మరువలేనివని, నిరుపమానమని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన జ్ఞాపకాలు ప్రతిఒక్కరూ తలుచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండేపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు ఫీల్డు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ

### 10 మంది మేట్లు తొలగింపు

### కొత్తపల్లి మండల సామాజిక తనిఖీలో అధికారుల వెల్లడి

యు.కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో 2016 మార్చి నుండి 2017 మార్చి 31 వ తేది వరకు చేపట్టిన మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పథక పనులపై కొత్తపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు.

ఈ తనిఖీలో డ్వామా అడిషనల్ పిడి శ్యామల, విజిలెన్స్ ఎపిడి శంకరరావు, కాకినాడ డివిజన్ ఉపాధి ఎపిడి బుల్లిబాబు, పింఛన్ల ఎపిడి సోమేశ్వరరావు, కొత్తపల్లి ఎంపిపి పిర్ల సత్యవతి, వైస్ ఎంపిపి అనిశెట్టి సత్యానంద రెడ్డి, ఎంపిడిఓ పాటంశెట్టి నారాయణమూర్తి, ఎపిఓ కిరణ్, ఇసి ఎం.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలో 17 గ్రామాల్లో 2,531 పనులు చేపట్టినట్లు గ్రామస్థాయిలో సేకరించి సమాచారాన్ని సిబ్బంది తనిఖీ అధికారులకు వివరించారు. ఆయా పనులకు 12 వేల మంది కూలీలు ఉపాధి పొందినట్లు తెలిపారు.

వీరికి రోజుకు 150 నుంచి గరిష్టంగా రూ.197ల వేతనంగా చెల్లించినట్లు వివరించారు. 690 మంది కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించినట్లు చెప్పారు. వేసవికాలంలో కూలీలకు ఫిబ్రవరి నుంచి మే నెల వరకు ఆయా నెలల వేసవి తీవ్రతను బట్టి సమ్మర్ అలవెన్స్ మంజూరుచేసినట్లు క్షేత్రసిబ్బంది సామాజిక తనిఖీ సిబ్బందికి వివరించారు.

శ్రీరాంపురం, పొన్నాడ గ్రామాలలో జరిగిన ఉపాధి పనుల కొలతల్లో తేడాలు రావడంతో కూలీలకు అధికంగా చెల్లించిన సొమ్మును రికవరీ చేయనున్నట్లు డ్వామా అడిషనల్ పిడి శ్యామల తెలియజేసారు. కూలీల మస్తర్ల విషయంలో నిర్లక్ష్యం వహించిన పది మంది మేట్లను తొలగించినట్లు అడిషనల్ పిడి శ్యామల తెలిపారు.

ఈ తనిఖీలో సర్పంచ్‌లు కతారి రాజబాబు, ఎంపిటిసి సభ్యులు కండేపల్లి నూకరాజు, గుండ్ర జగ్గారావు, ఉప సర్పంచ్ స్వామిరెడ్డి అప్పలరాజు, ఉపాధి టెక్నికల్ సిబ్బంది ఖాజా మొహిద్దీన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన రహదారుల్లో పోలీసుల పహారా

యు.కొత్తపల్లి : మండలంలో పలు ప్రధాన రహదారుల్లో కొత్తపల్లి పోలీసులు పహారా నిర్వహించారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అమరావతిలో మందా కృష్ణమాదిగ తలపెట్టిన ఆందోళన కార్యక్రమానికి అనుమతివ్వాలని మండల ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో అధికారులను కోరారు. అనుమతివ్వకపోవడంతో ఎలాగైనా అమరావతి వెళ్ళి తీరాలని ఎంఆర్‌పిఎస్ కార్యకర్తలు తలపెట్టడంతో ఎటువంటి పరిస్థితుల్లో అమరావతికి వెళ్లకుండా పోలీసులు శుక్రవారం పహారా కాసారు. అంతేకాకుండా వివిధ వాహనాలను తనిఖీచేసారు. ఎస్‌ఐ కడలి వెంకట సూర్య సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎఎస్‌ఐ బొజ్జా లోవరాజు, హెచ్‌సి పి.ప్రసాద్, పిసిలు బి.సత్యనారాయణ, శ్రీనివాసు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



## ఆలస్యం ఖరీదు 1బిలియన్ డాలర్లు..

### జెట్ విమానాల ఆర్డర్లను రద్దు చేసుకున్న ఖతార్ ఎయిర్‌లైన్స్

పారిస్ : ఎయిర్‌బస్‌కు చెందిన జెట్ విమానాల కొనుగోలు కోసం చేసిన నాలుగు ఆర్డర్లను ఖతార్ ఎయిర్‌లైన్స్ వెనక్కి తీసుకుంది. డెలివరీలో ఆలస్యం కారణంగా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు ఆ సంస్థ వెల్లడించింది. అయితే ఆర్డర్లను వెనక్కితీసుకోవడంతో ఎయిర్‌బస్ సంస్థకు దాదాపు 1.2 బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లనుంది.

ఖతార్ విమానయాన సంస్థ నాలుగు ఏ350 జెట్ విమానాల కోసం గతంలో ఎయిర్‌బస్‌కు ఆర్డర్లు ఇచ్చింది. నాలుగు జెట్ విమానాల కోసం మేమిచ్చిన ఆర్డర్లను త్వరగా డెలివరీ చేయాలని కోరాం. అయితే డెలివరీలో ఆలస్యమైంది. ఎలాంటి ఆలస్యానికైనా ఎయిర్‌బస్ సంస్థనే బాధ్యతవహించాలని మేం గతంలోనే చెప్పాం అని ఖతార్ ఎయిర్‌వేస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ అక్బర్ అల్‌బకార్ తెలిపారు. పలు సమస్యల కారణంగా వీటి డెలివరీలో ఆలస్యమైనట్లు ఎయిర్‌బస్ ప్రతినిధి తెలిపారు. దీంతో ఇప్పుడు ఆ సంస్థ నాలుగు జెట్ విమానాలను తిరిగి అమ్మాల్సి ఉంటుంది.

## ప్రాణం తీసిన క్రికెట్ బెట్టింగ్

రంగారెడ్డి : హైదరాబాద్‌లో దారుణం జరిగింది. శంకర్‌పల్లిలో క్రికెట్ బెట్టింగ్‌కు మరొకరు బలయ్యారు. సెల్ఫీ తీసుకుని విజయ్ అనే వ్యక్తి సూసైడ్ చేసుకున్నాడు. ఈ ఘటన ఐదు రోజుల క్రితం జరిగింది. వ్యవసాయం పనిచేసే విజయ్ కొద్ది రోజుల క్రితం క్రికెట్ మ్యాచ్‌లు జరుగుతున్న సమయంలో వ్యవసాయంపై వచ్చిన డబ్బులు, బ్యాంక్‌లో తీసుకున్న రుణాలు, బయట అప్పులు చేసి.. మొత్తం కలిపి క్రికెట్ బెట్టింగ్‌లో పెట్టాడు. దీంతో చాలా నష్టపోయాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం కనిపించక...ఆత్మహత్యే శరణ్యమని భావించి, వ్యవసాయ పొలంవద్దకు వెళ్లి అక్కడే ఉరి వేసుకున్నాడు. ఉరి వేసుకునే ముందు వీడియో కాల్ రికార్డు చేశాడు. ఎవరూ బెట్టింగ్‌లకు పాల్పడవద్దని, తనలా ఆత్మహత్యలకు పాల్పడవద్దని పేర్కొన్నాడు. పోలీసుల దర్యాప్తులో ఇది వెలుగులోకి వచ్చింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## సమయం (కవి)

### ఆడపిల్ల

ఆడపిల్ల పుట్టినప్పుడే 'మైనస్' అన్న పెదవి విరుపులు
ఇవి ఏమీ తెలియని పసిపాప బోసినవ్వులు
యుక్త వయసు రాగానే మగపిల్లల మధ్యకెళ్ళొద్దని
తల్లి చీవాట్లు
చదివింది చాలులే ఆడపిల్లకు చదువెందుకని
తండ్రి అరుపులు
ఉద్యోగం చేసే ఆడవారి పట్ల
తోటివారి ఆకలిచూపులు
మగమహారాయుడిలా ఉద్యోగం చేస్తుందని
చుట్టుపక్కల వాళ్ళ సూటిపోటు మాటలు
అన్ని రంగాల్లో మగవాళ్ళతో
సమానంగా వున్నా
ఆడవాళ్ళకు తప్పలేదు ఈ బాధలు

...కవితా రచన
వైదా ఈశ్వరరావు
సెల్ నెం:7674942843

## పంచాంగం

మాసం : ఆషాడం; తిథి: పంచమి రా.2.43; విశాఖ ఉ.06-28; వ.ఉ.10-53 ల 12.39.

శనివారం 08-07-2017

**మేషం :** మీ సంతానం ఉన్నతి కోసం కొత్తకొత్త పథకాలు రూపొందిస్తారు. వైద్యులు విజయవంతంగా శస్త్రచికిత్సలు పూర్తి చేస్తారు.బంధువులను కలుసు కుంటారు. స్త్రీలకు షాపింగ్‌లోనూ, వాహనం నడుపుతున్న పుడు ఏకాగ్రత ముఖ్యం. రావలసిన ధనం వసూలు విషయంలో శ్రమాధి కృత, ప్రయాస లెదుర్కొంటారు. నూతన పరిచయాలు, వాతావరణం సంతృప్తి నిస్తాయి.

**వృషభం :** బ్యాంకుల్లో మీ పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కోవలసి వస్తుంది. కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతాయి. రియల్ ఎస్టేట్ రంగాల వారికి నూతన వెంచర్లు కలిసివస్తాయి. ఇచ్చిపుచ్చుకునే వ్యవహారాలు, ఒప్పందాల్లో మెలకువ వహించండి.

**మిధునం :** స్త్రీలకు, గృహ వాతావరణం, సంతానం వైఖరి వల్ల చికాకులు తప్పవు. కళాకారులకు, క్రీడాకారులకు మంచి గుర్తింపు రాణింపు లభిస్తుంది. పలుకుబడి కలిగిన వ్యక్తుల పరిచయం వల్ల పనులు అనుకూలిస్తాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణం మంచిది కాదు.

**కర్కాటకం :**విదేశీ వస్తువుల పట్ల ఆకర్షితులవుతారు. ప్రముఖులను కలుసు కుంటారు. బంధువుల రాకతో గృహంలో సందడి నెలకొంటుంది. స్త్రీలలో ఒత్తిడి, హడావుడి అధికమవుతాయి.

**సింహం :** పోస్టల్, కొరియర్ రంగాల వారికి ఒత్తిడి, పనిభారం అధికమవుతుంది. నిరుద్యోగులకు సదావకాశాలు లభించిన సద్వినియోగం చేసుకోలేరు. ఉపాధ్యాయులకు పై అధికారుల నుంచి గుర్తింపు, రాణింపు లభిస్తుంది. మీ కళత్ర మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది.

**కన్య :** కొంతమంది మీతో సన్నిహితంగా ఉంటూనే చాటుగా అపకారం తలపెట్టేందుకు యత్నిస్తారు. చిన్ననాటి మిత్రులను, ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. స్థిరాస్తిని కొనుగోలుచేయు యత్నాలు ఫలిస్తాయి. పనులు మొదట్లో మందగించినా క్రమేపీ పూర్తికాగలవు. కుటుంబీకులతో దైవ దర్శనాలు చేసుకోగలగుతారు.

**తుల :** కాంట్రాక్టర్లకు కార్మికులతో సఖ్యత నెలకొంటుంది. కుటుంబ సభ్యుల వైఖరిని సమీక్షించుకుంటారు. భాగస్వామి మాటతీరు, కదలికలను గమనించడం ఎంతైనా మంచిది.

**వృశ్చికం :** ఆర్థిక లావాదేవీలు, ఒప్పందాల్లో బాగా ఆలోచించి నిర్ణయం తీసుకోవలసి ఉంటుంది. వృత్తిపరంగా ఎదుర్కొంటున్న ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. ఒక్కోసారి మీ జీవిత భాగస్వామి మనస్తత్వం అర్థం చేసుకోవడం కష్టమవుతుంది. సభలు, సమా వేశాలల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు.

**ధనుస్సు :** ఫ్యాన్సీ, స్టేషనరీ, రసాయన, సుగంధ ద్రవ్య వ్యాపారులకు శుభదాయకం. ఒంటెత్తు పోకడ మంచిది కాదని గమనించండి. ఆకస్మిక ఫీజులు, బిల్లులు చెల్లిస్తారు. పట్టుదలతో శ్రమించి అనుకున్నది సాధిస్తారు. సోదరీ, సోదరులతో ఉల్లాసంగా గడుపుతారు. కుటుంబీకుల ఆరోగ్యంలో మెళకువ అవసరం.

**మకరం :** ఆర్థిక కార్యకలాపాలు సానుకూలంగా సాగుతాయి. మీ సంతానం మొండివైఖరి వల్ల చికాకులు వంటివి ఎదుర్కొంటారు. ఫైనాన్స్ వ్యాపారస్తులకు ఖాతాదారుల నుంచి ఒత్తిడి పెరుగుతుంది. నిరుద్యోగులకు తాత్కాలిక అవకాశం లభిస్తుంది. పెద్దలతో కుటుంబ విషయాలు చర్చించి ఒక నిర్ణయం తీసుకుంటారు.

**కుంభం :**కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. నిరుద్యోగులకు రాత, మౌఖిక పరీక్షల్లో ఏకాగ్రత ముఖ్యం. కుటుంబ విషయాల్లో స్త్రీలకు పట్టుదల, పంతాలు మంచిది కాదు. ఉద్యోగస్తులకు హోదాతో పాటు బరువు బాధ్యతలు పెరుగుతాయి. ఉపాధ్యాయు లకు పనిభారం అధిక మవుతుంది.

**మీనం :** గృహంలో మార్పులు, చేర్పులు అనుకూలమైన కాలం. బ్యాంకు డిపాజిట్లు, దీర్ఘ కాలిక పెట్టుబడులకు అనుకూలం. పుణ్యక్షేత్రాల దర్శనం వల్ల మానసిక ప్రశాంతత చేకూరుతుంది.

## అయ్యప్ప చింతనతో...

## సంకీర్తన



### అయ్యప్ప ఎవరు..!

హరిహర సుతుడుగా అయ్యప్ప అవతరించినట్టు చరిత్ర చెపు తుంది. అయితే ఒకప్పటి కాలానికి వెడితే, విష్ణువుని ఆరాధించే వారిని వైష్ణవులని, శివుణ్ణి ఆరాధించేవారిని శైవులని, బ్రహ్మని ఆరాధించే వారంతా బ్రాహ్మణులని వర్గీకరణ జరిగింది. అయితే శృష్టిస్థితిలయ కారకులుగా రూపుదిద్దుకున్న ఆ పరమేశ్వరుని రూపాన్ని , భగవంతుడు ఒక్కడే అనే నిజాన్ని విస్మరించి, ఈ త్రిమూర్తులలో ఎవరు ఎక్కువ అనే తత్వం ఈ మూడు వర్గా ల్లోనూ తలెత్తింది. విష్ణువే ఎక్కువ అని వైష్ణవులు, శివుడే ఎక్కువ అని శైవులు వాదించుకోవడం మొదలు పెట్టి, హత్యలు చేసు కునే స్థితికి చేరుకున్నారు. బ్రాహ్మ ణులు ఇద్దరి మధ్య మీమాంశలో పడి కొందరు వైష్ణవుల్లోను, అత్యధిక శాతం శైవుల్లోను కలిసి పోయారు. శైవుల మధ్య వైష్ణవుల మధ్య విపరీతంగా పెరిగిపోయిన విబేధాల వల్ల రక్తపాతం జరుగుతూ వుండేది. హిందూ సమాజం అస్తవ్యస్థంగా మారింది. చివరికి విష్ణు భక్తులు పెట్టు కునే నామాలు కూడా శైవులు నాకి అవ మానించేవారు. ఆ కోపావేశంలో శైవుల్ని హత్యచేయడానికి విషం కలిపిన నిలువునామాలు పెట్టుకునేవారు. వీరి నామాలు నాకిన శైవులు విప్రపభావంతో మరణించేవారు. ఎవరికి వారు మా మతం గొప్పదంటే, మా మతం గొప్పది అంటూ ఆధిపత్యపోరు నిరంతరం సాగిస్తూవుండటంతో సమాజంలో అశాంతి ప్రబలిపోయింది. సాధారణ ప్రజానీకం కూడా ఎవరు ఏమిటో తెలియని వాతా వరణంలో కుమ్ములాటలకి దిగడం పరిపాటిగా మారింది. చివరికి రాజవంశాల్లో కూడా ఇదమిద్ధంగా సరైన అవగాహన లోపించడంతో రారాజులు, మహారాజులు కూడా ఈ విషయంలో నిర్లిప్తధోరణి పాటించారు. సమైక్యతకి కొందరు ప్రయత్నించినా ఫలితం అంతగా కనిపించలేదు. ఇంతటి అస్థిర పరిస్థితిని అదుపుచేసి, సుస్థిర సమాజస్థాపనకోసం హరిహరులు ఒక్కరే అని చేప్పే నేపథ్యంలో హరిహర సుతుడుగా ఇద్దర్నీ ఏకంచేస్తూ ఉద్భవించినవాడే అయ్యప్ప.

### అయ్యప్ప చరిత్ర

ఏ పురాణేతిహాసాల్లోను మనకి తెలిసినంతవరకూ అయ్యప్ప ప్రస్తావన ఉండదు. అయితే భస్మాసురుని సంహ రించడంకోసం శ్రీహరి జగన్మోహినిగా అవతరించడం, భస్మాసురుడికి వరాన్ని అనుగ్రహించి తన నెత్తిమీదికి తెచ్చుకుని కష్టాల్లో పడిన పరమ శివుణ్ణి రక్షించడం, జగన్మోహినిగా ఉన్న శ్రీహరిని చూసి శివుడు మోహించి కొంతకాలం తనతో దాంపత్యం చేయడం, ఆ దాంపత్య కారణంగా ఒక బాలుడు పుడతాడు. అవతార పరి సమాప్తం అవుతున్న సమయంలో ఆ కుర్రవాణ్ణి శివకేశవులు ఒంటరిగా ఆ అడవిలో విడిచి పెడుతూ,రక్షగా మెడలో ఒక మణిని వేసి ఇద్దరు తమ లోకాలకు వెళ్ళిపోతారు. అక్కడితో ఆ ఇతిహాసం పూర్తవుతుంది. అయితే ఆ ప్రాంతాన్ని పరిపాలించే రాజు వేటకు రాగా ఆ అడవిలో హరిహరులకు పుట్టిన కుర్రవాడు ఒంటరిగా దొరకుతాడు. పిల్లలు లేని ఆ మహారాజు ఆ కుర్రవాణ్ణి దైవప్రసాదంగా భావించి తన రాణి చేతిలో ఉంచి, మణిసహితంగా దొరికిన కారణంచేత మణికంఠుడు అనే నామకరణం చేస్తారు. యుక్తవయసు వచ్చిన మణికంఠుడికి పట్టాభిషేకం చేయాలన్న తలంపుతో అతనిని సంప్రదించగా, అందుకు మణికంఠుడు తాను ధర్మసంస్థాపనకోసమే పుట్టిన కారణంచేత, తన తరువాత ఆ రాజదంపతులకు కలిగిన సంతానానికే పట్టాభిషేకం చేయమని, తాను బ్రహ్మచారిగా అడవికి పోయి తన అవతార కార్యక్రమాన్ని నిర్వహిస్తాననీ చెప్పి, రాజ్యత్యాగం చేసి శబరిగిరిని చేరతాడు.అక్కడి నుంచి హరిహర సుతుడుగా, అయ్యప్పగా, ధర్మశాస్త్రగా పిలవబడుతూ, అవతార విశేషం పూర్తి అవ్వగానే అదే శబరిగిరి మీద వెలిసి ఇప్పుడు అందరి పూజలూ, సేవలూ అందు కుంటున్నాడు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను
Minimum 7 days
క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## పోస్టాఫీసు ద్వారానే ఉపాధి కూలీల వేతనాలు చెల్లించాలి

వేపాడ : మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మా జాతీయ ఉపాధిహామీ పథకం కార్యాలయంలో ఎపిఓకి శృంగవరపుకోట డివిజన్ సిఐటియు నాయకులు చల్లా జగన్ నాయకత్వంలో కరకవలస పంచాయితీలో గల గిరిజన గ్రామాలలో గల కొత్తమారిక గ్రామ గిరిజనులు ప్రతి కుటుంబానికి 150 రోజులు పని కల్పించాలని ఇంతవరకు రావాలసిన బకాయి వేతనాలు చెల్లించాలని, ప్లేస్లిప్‌లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పాతపద్దతిలో బకాయిలు చెల్లించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎపిఓకి వినతిపత్రం అందజేశారు. ఈ సమస్యలపై పై అధికారులకు తెలియజేస్తానని ఎపిఓ తెలిపారు.

SVR గోల్డ్ లోన్స్
మీ బంగారాన్ని బ్యాంక్/ప్రైవేటు సంస్థలలో ఉన్నదానిని విడిపించి మార్కెట్ రేటు కంటే ఎక్కువకు కొనబడును.
Contact No: 75696 87774

శ్రీ దుర్గా మల్లేశ్వర ద్వాదశి జ్యోతిర్లింగ దేవాలయం
వివాహ విషయంలో ఆటంకములు ఎన్ని సంబంధములు చూసినా కుదరకపోవుట(స్త్రీలు, పురుషులు) సంతానం లేకపోవుట, వ్యాపార విషయంలో ఆందోళనలు, ఎంత కష్టపడినా ఫలితం లేకపోవుట, సమస్యల వలన సతమతమవుట, పైన ఉదహరించిన సమస్యలకు జాతక చక్రం వేసి, నాడీ పరీక్షించి, హస్త సాముద్రికం ద్వారా మీ సమస్యలకు ఖచ్చితమైన పరిష్కారం చూపబడును. కాలసర్ప దోషం, నాగదోషం, కుజదోషం, రాహుకేతువుల పూజ, వివాహ విషయములకు, అన్ని రకముల పూజలకు సంప్రదించవచ్చును. పెళ్ళిరోజు, పుట్టినరోజు, మీ ఉద్యోగ విరమణ ఇలా మరే సందర్భంలో అయిన అన్నదానం చేయు భక్తులు ముందుగా సంప్రదించినచో అతి తక్కువ ఖర్చుతో అన్నదాన కార్యక్రమం జరిపించి మరియు మీ గోత్ర నామముపై విశేష పూజ జరుపబడును.
సూచన : ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకుని రావలెను.
హైస్కూల్ గ్రౌండ్ ఎదురుగా, దేవి పీఠం, కొత్తవలస, విజయనగరం జిల్లా.
9441126714
8331827714

## ఈనెల 31 లోపు రిజిస్ట్రేషన్ చేయాలి

కర్నూలు : 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇన్‌స్పైర్ మనార్ పథకంలో విద్యార్థులను భాగస్వాములు చేసేందుకు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా విద్యాధికారి తహెరాసుల్తాన ఒక ప్రకటనలో తెలిపారు. 2016-17లో నమోదు చేసుకోని వారు ఈనెల 31లోపు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, ప్రాథమికోన్నతలో 6,7 తరగతుల నుంచి ఇద్దరు, ఉన్నతలో 6-10వ తరగతి నుంచి ఐదుగురు విద్యార్థులను ఎంపిక చేసుకోవాలన్నారు. విద్యార్థి పేరు, తరగతి, ఆధార్ నంబరు, వ్యక్తిగత ఖాతా వివరాలు,ఫొటో, ప్రాజెక్టు పేరు రిజిస్ట్రేషన్‌లో పొందు పర్చాలన్నారు.

# ఘనంగా జానీ జన్మదిన వేడుకలు

అనకాపల్లి : పట్టణంలోని ఉడ్ పేటలో పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. తన కార్యాలయ ఆవరణలో ముందుగా కేక్ కట్‌చేసి, అందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు. పట్టణ పార్టీ నాయకుడు సూరిశెట్టి రమణ అప్పారావరు అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా యలమంచిలి నియోజకవర్గ సమన్వయ కర్త బొడ్డేడ ప్రసాద్ హాజరై పేదలకు బట్టలు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ మందపాటి జానకి రామరాజు అజాత శత్రువు అని కొనియాడారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు, పార్టీలకు వచ్చి పార్టీ అభి వృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. జానీ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని అన్నారు. అలాగే సూరిశెట్టి రమణ అప్పారావు, ఆళ్ల నాగేశ్వరరావు, రేబాక ఎంపిటీసి మామిడి చిన్నారావు, పలకా రవి, ఒమ్మి రాముయాదవ్, కొల్లి రత్నకుమార్, పిడి గాంధీ, తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్దఎత్తున బాణా సంచా కాల్చారు. మిఠాయిలు పంపిణీ చేశారు.



బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం (ఆన్‌లైన్)

వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, కార్యకర్తలతో ఆయన కార్యాయం కిటకిటలాడింది.

## మారిక గిరిజనులు నిరసన

వేపాడ : మండల కార్యాలయం వద్ద మారిక గ్రామ గిరిజనులు శుక్రవారం అధికారులు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని తమ సమస్యలు షరిష్కరించనందుకు మేము పండించే పంటలను 9 కిలోమీటర్లు కాలినడకన వేపాడ మండల కేంద్రానికి మోసుకు రావాలని తిరిగి ఇంటికి వెళ్లలేక వేపాడలోనే వచ్చినరోజు రాత్రి పరాయి పంచన, వీధిగుమ్మాలపై పడుకుని మరుసరిరోజున ఇంటికి చేరాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అర్థాంతరంగా నిలిపివేసిన రోడ్డు నిర్మాణం చేపట్టాలని మా సమస్యను ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతి నిధులు పట్టించుకోవాలని కోరారు. ఈ సందర్బంగా కార్యాలయంలో ఉన్న రెవెన్యూ ఇన్‌స్పెక్టర్కుఇ మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు చల్లా జగన్, గిరిజనులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సులో 13 దరఖాస్తులు

వేపాడ : మండలంలోని రామస్వామిపేట గ్రామంలో గురు, శుక్రవారం జరిగిన రైతు రెవెన్యూ సేవా సదస్సులో 13 దరఖాస్తులు వచ్చాయి. వచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా పరిష్కరించి దరఖాస్తుదారులకు న్యాయం చేస్తామని తహశీల్దార్ వి.పద్మావతి తెలిపారు. ఈ సదస్సులో సర్వేయర్ సూర్యప్రకాష్‌రావు, సీనియర్ అసిస్టెంట్ అప్పారావు, విఆర్‌ఓలు కొండమ్మ, రవి, సర్పంచ్ బాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులను ఖండిస్తూ ఎంఆర్‌పిఎస్ ధర్నా



తాడికొండ : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదురు గ్రౌండ్‌లో శుక్రవారం యమ్.ఆర్‌వి.ఎస్ నిర్వహింప తలబెట్టిన సభకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఈ సభకు తాడికొండ నుండి హాజరు అవుతున్న యమ్.ఆర్‌పిఎస్ నేతలు, కార్యకర్తలను తాడికొండ పోలీసులు అరెస్టు చేశారు. సభకు నిరాకరణ అక్రమ అరెస్టులను ఖండిస్తూ స్థానిక పోలీసు స్టేషన్ ఎదుట యమ్.ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది.ఈ కార్యక్రమంలో శృంగార బాబురావు,నూతక్కి శ్రీనివాసరరావు, నూతక్కి సామియల్, యమ్‌పిటిసి నూతక్కి నరేంద్ర తదితరులు ఉన్నారు.

## రూ.3.32 కోట్లతో...
# 24వవార్డులో అభివృద్ధి పనులు

- 12లక్షలతో సిసిరోడ్లు
- ఎమ్మెల్యే వాసుపల్లి



విశాఖపట్నం : విశాఖ దక్షిణం, 24వవార్డులో ఇప్పటివరకు రూ.3.32 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ వెల్లడించారు. కాదంబరీవారి వీధి శ్రీరామ పాఠశాల ప్రాంతంలో రూ.12లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. పేద ప్రజలు ఎక్కువగా వున్న ప్రాంతం కావడంతో అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ప్రజలు కోరిన అన్నీ అభివృద్ధి పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నామన్నారు. డయల్ యువర్ ఎమ్మెల్యే, ప్రజాదర్బార్‌కు వచ్చిన అన్ని రకాలకు వినతులను వెంటనే స్పందించి ఆయా పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గోడి నర్సింహాచారి, జ్యోతి, షఫుల్లా, వెంకట రావు, ధనరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరీబాగాంధీ బాలికా విద్యాలయాన్ని
# దత్తత తీసుకున్న ఎస్ఐ దీనబంధు



అచ్యుతాపురం: చదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చునని నర్సీపట్నం ఎఎస్‌పి ఐస్వర్య రస్తోగి అన్నారు. శుక్రవారం స్థానిక కస్తూరీబా గాంధీ బాలికా విద్యాలయంలో విద్యార్దినిలకు ఎస్ఐ దీనబందు సొంత నిదులతో ఏర్పాటు చేసిన కంచాల పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బాలికలు పట్టుదలతో కష్టపడి చదివి తాము అనుకున్న లక్ష్యాన్ని సాధించాలన్నారు. విద్యాలయంలో విద్యార్దినిలకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. విద్యార్దులతో ఆయన నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యాలయానికి అవసరమైన మౌలిక సదుపాయాలను సమకూరు స్తామన్నారు. ఈ సందర్భంగా కస్తూరీబాగాందీ బాలికా విద్యాలయంను దత్తత తీసుకున్న ఎస్ఐ దీనబందును అబినందించారు. అనంతరం విద్యార్దినిలకు ఆయన చేతల మీదుగా 200 కంచాలు పంపిణి చేశారు.

ఈ కార్యక్రమంలో యలమంచిలి సిఐ కె.విజయ్‌నాద్, రాంబిల్లి ఎస్ఐ కుమార స్వామి, స్థానిక పోలీస్ సిబ్బంది, కెజిబివి ఇన్‌చార్జ్ కళ్యాణి, ఉపాధ్యాయినీలు తదితరులు పాల్గొన్నారు.

## నిత్యావసర వస్తువులు పేదలందరికీ రేషన్ డిపో ద్వారా ఇవ్వాలి

### రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండి నాయనబాబు



సిఐటియు కార్మికుల డిమాండ్స్ పరిష్కరించాలని తహశీల్దార్‌కు వినతిపత్రం

సబ్బవరం: రాష్ట్ర ప్రభుత్వ నిత్యావసర వస్తువులను తగ్గించి బియ్యం ఒకటే ఇస్తున్నారని, ప్రజా పంపిణీ వ్యవస్థ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గండి నాయనబాబు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో మా డిమాండ్స్‌ను పరిష్కరించాలని కోరుతూ నిరసనలు చేసి తహశీల్దార్ పి.రామారావుకి వినతిపత్రం ఇచ్చారు. అనంతరం జిల్లా సహాయ కార్యదర్శి గండి నాయనబాబు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టం చేయాలన్నారు. నిత్యావసర వస్తువులు, అర్హులైన పేదలందరికీ రేషన్ డిపో ద్వారా అందించాలని, పంచదార, కిరోసిన్ గత 3నెలలుగా ఇవ్వలేదు. వాటిని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఇ-పాస్ విధానం రద్దు చేసి అర్హులైన పేదలందరికి రేషన్‌కార్డు ఆధారంగా నిత్యావసర వస్తువులు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వి.సత్యవతి, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు కె.కోటేశ్వరరావు, ఎం.గౌరీష్, కోటి, పంచాయితీ సీపర్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ నెల 9న గురుపౌర్ణమి సందర్భంగా సద్గురు పాదుకాసహస్ర భస్మార్చన

భీమునిపట్నం: భీమిలిలో గల షిరిడీ సాయి మందిరంలో ఆషాడ శుద్ధ పౌర్ణమి ఆదివారం అనగా 9న గురుపౌర్ణమి సందర్భంగా...

ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సామూహిక శ్రీ సద్గురు పాదుకా సహస్ర భస్మార్చన కార్యక్రమాలు జరుగుతాయి.

అలాగే సాయి పాదుకులుకు సహస్రనామ విబూది అర్చన స్వయంగా చేసుకొని పాదుకలు స్వీకరించవచ్చని ఉదయం 6 గంటలకి కాకడ హారతి, 8 గంటల నుండి మధ్యాహ్నం 12గంటలకు భస్మార్చన, మధ్యాహ్నం 12 గంటలకు హారతి, ప్రసాద వితరణ, 6 గంటలకు సంధ్యాహారతి, ప్రసాద వితరణ, 7 గంటలకు భజన, 8 గంటలకు సేజ్‌హారతి, ప్రసాద వితరణ కార్యక్రమాలు జరుగునని ఆలయ వంశ పారంపర్య ధర్మకర్తలు జ్యోతిషరత్న దైవజ్ఞ అంపోలు శేషగిరిశర్మ తెలిపారు.

భక్తులు అందరూ వచ్చి జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# నివాసప్రాంతాల్లో మద్యం అమ్మకాల రద్దుకై పోరాటం

### - ప్రజా సంఘాల నాయకులు పిలుపు

విశాఖపట్నం: ఎక్కడ చూసినా మద్యం దుకాణాలు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ మహిళలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు పెద్దఎత్తున ఆందోళన చేస్తున్నారు. ప్రధానంగా నేషనల్ హైవేలో మద్యం దుకాణాలు రద్దుచేసి 500 మీటర్లకు దూరంగా పెట్టాలని సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ షాపులన్నీ నివాస ప్రాంతాలకు తరలివస్తున్నాయి. ఇటీవలె విశాఖనగరంలో జ్ఞానాపురం, మాధవధార, కళింగనగర్, కైలాసపురం, గంధవరం, మల్కాపురం, కంచరపాలెం, బుక్కావీధి, జైల్‌రోడ్, ఎండాడ, వివేకానందనగర్, మిథిలాపురికాలనీ, తాటిచెట్లపాలెం, గంధవరం, మారికవలస, భీమిలి, అనకాపల్లి ఇలా ఎక్కడ బడితే అక్కడ మద్యం షాపులు పెట్టడాన్నియ వ్యతిరేకిస్తూ స్థానిక ప్రజానీకం ఉద్యమాలు చేస్తున్నారు. ప్రజలు నిర్వహించే ఈ పోరాటాలకు సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) కమిటీలు ఇప్పటికే మద్దతు తెలియజేస్తూ ప్రత్యక్ష పోరాటంలో పాల్గొంటున్నది. ఈ పోరాటాలకు మద్దతుగా నేడు సిఐటియు, ఐద్వా, డివైఎఫ్ఐ కమిటీల ఆధ్వర్యంలో సరస్వతి పార్కు నుండి ఎల్ఐసి, ఆర్టీసి కాంప్లెక్స్ మీదుగా జివిఎంసి గాంధీ విగ్రహం జంక్షన్ వరకు భారీ ర్యాలీ జరిగింది. ఈ ర్యాలీలో మహిళలు, యువకులు, విద్యార్థులు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొన్నారు. అనంతరం మహాధర్నా చేపట్టారు.ఈ ధర్నానుద్దేశించి సిఐటియు ప్రధాన కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు ఆరోగ్య వసతులు కల్పించడంలోనూ, కార్మికులకు చట్టాలు అమలు చేయడంలో చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మద్యం అమ్మకాలపై చూపిన శ్రద్ధ పరిపాలనపై చూపడం లేదన్నారు. మద్యంపై వచ్చే ఆదాయాలను ప్రధాన ఆదాయవనరుగా చూడటం అత్యంత దుర్మార్గమైన చర్య. హైవేలపై ఉండే షాపులను నివాసప్రాంతాల్లోనూ, గుడి, బడి దగ్గరల్లో పెట్టడం నిబంధనలకు విరుద్ధమన్నారు. నేడు మధ్య తరగతి ప్రజలు మద్యం వద్దని పోరాడుతుంటే వారిని బెదిరించడం, 144 సెక్షన్లను విధించడం నీచమైన చర్య. తక్షణమే ఈ వైనుషాపులను నివాస ప్రాంతాల్లో రద్దుచేయాలని డిమాండ్ చేశారు. ఐద్వా రాష్ట్ర అధ్యక్షులు బి.ప్రభావతి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపితంగా మహిళా లోకం మద్యం వద్దని పోరాడుతుంటే ఆ పోరాటాలకు సమాధానం చెప్పాల్సిన మంత్రే మద్యం హెల్త్‌డ్రింక్ అని వ్యంగ్యంగా పేర్కొనడం దుర్మార్గం. ఎన్నికల ముందు తెలుగుదేశం బెల్టు షాపులను రద్దుచేస్తామని, మద్యాన్ని క్రమ క్రమంగా నియం త్రిస్తామని, డి-అడిక్షన్ సెంటర్లు పెడతామని హామీ ఇచ్చిన చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చాక దీనికి విరద్ధంగా పరిపాలన చేస్తున్నారు. ఉన్న మద్యాన్ని నియంత్రించాల్సింది పోయి కొత్తగా షాపులకు అనుమతులు ఇచ్చారు. నూతన మద్యం విధానాన్ని తీసుకువచ్చి దాన్ని అమలు చేస్తున్నారు.



ఈ పాలసీని వ్యతిరేకిస్తూ ఐద్వా రాష్ట్ర వ్యాపితంగా జీపుయాత్రలు నిర్వహించి మహిళలను చైతన్య పరిచింది. మద్యం మహమ్మారి బారిన పడే మహిళలు నేడు పెద్దఎత్తున ఉద్యమాల్లోకి కదలడం చాలా సంతోషమని అన్నారు. ఈ మద్యం విధానాన్ని రద్దుచేసే వరకు పోరాటం చేయాలని, ఆ పోరాటాలలో ఐద్వా ముందుంటుందని తెలిపారు. ఈ ధర్నాకు అధ్యక్షత వహించిన ఆర్.ఎన్.మాధవి మాట్లాడుతూ విశాఖనగరంలో నిర్వహించే స్థానిక ప్రజల పోరాటాలకు సంపూర్ణమద్దతును ఇస్తుందన్నారు. డివైఎఫ్ఐ నగర నాయకుల యు.ఎస్.ఎన్.రాజు మాట్లాడుతూ యువతకు ఉపాధి కల్పించాల్సిన ప్రభుత్వం నిరుద్యోగాన్ని పెంచి మద్యం మత్తులో ముంచుతుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు బి.పద్మ, ఎస్.రంగమ్మ, బొట్టా ఈశ్వరమ్మ, ఎస్.విజయ, బి.రమణి, అనంతలక్ష్మి, మణి, వరలక్ష్మి, ఆర్.విమల, చిట్టిరాణి సిఐటియు నాయకులు ఎస్.జ్యోతీశ్వరరావు, వి.ఎన్.కుమార్, అప్పారావు, డివైఎఫ్ఐ నాయకులు ఎస్.శరత్ తదితరులు పాల్గొన్నారు. ఈ ధర్నా అనంతరం మద్యంపై పోరాటం చేస్తామంటూ ప్రతిజ్ఞ చేసారు. ప్రజానాట్యమండలి కళాకారులు విజయ, రమణ, చంటి, వెంకటేష్‌లు పాటలు పాడి అందరినీ ఉత్సాహపరిచారు.

CHANGE OF NAME
MY ACTUAL NAME IS JEROME VINCENT AS PER THE GOVERNMENT RECORDS OF MY AADHAR AND PANCARD. I HERE BY STATED THAT MY NAME IS IN PASS PORT NO.G4127215 IS 'VINCENT JEROME VINCET' WRONGLY ENTERED INSTEAD OF 'JEROME VINCENT'. HENCE HERE AFTER MY CORRECT NAME IS 'JEROME VINCENT'.

# పర్యాటక అభివృద్ధికి రూ. 107 కోట్ల నిధులు మంజూరు

## వెంకన్న దేవాలయ పునఃనిర్మాణానికి రూ. 9 కోట్లు



– మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరిని ప్రధాన పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర ప్రభుత్వం రూ. 107 కోట్లు, వెంకన్న దేవాలయ పునః నిర్మాణాకి రూ. 9 కోట్లు నిధులు మంజూరుచేసినట్లు పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. ఢిల్లీలోని కేంద్ర పట్టణాభివృద్ధిశాఖ మంత్రి వెంకయ్యనాయుడుని ముఖ్యమంత్రి వి. నారాయణసామితో కలిసి వివిధ ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించాలని కోరామన్నారు. ఈ మేరకు నిధులు మంజూరికి జివో విడుదల చేశారన్నారు. స్వచ్ఛభారత్ ద్వారా స్మార్ట్‌సిటీ, అమృతాస్కీమ్, హౌసింగ్ స్కీమ్, కేంద్ర పాలిత ప్రాంతాలకు కేంద్రం ఇచ్చే నిధులు 100 శాతం విడుదలచేయాలని కోరామన్నారు. ఢిల్లీ, అండమాన్, గవర్నర్‌లతోపాటు తాముకలిసి కోరామాన్నారు. పుదుచ్చేరికి అమృతా స్కీమ్ మంజూరుచేయగా యానాం, మాహే ప్రాంతాలకు అమృతా స్కీమ్ మంజూరుచేయకపోవడంతో ఈ ప్రాంతాలకు జనాభా ప్రాతిపధికన చూడకుండా పర్యాటక ప్రాంతంగా చూసి నిధులు మంజూరుచేయలని కోరామన్నారు. అమృతా స్కీమ్ లక్ష దీప్‌కు మంజూరుచేశారని అదేమాదిరిగా ఈ స్కీమ్‌కు ఈ ప్రాంతాలను ఎంపిక చేయాలన్నారు. దీనికి కేంద్ర ప్రభుత్వం అంగీకరించిదని ఈ విషయంపై ప్రధానమంత్రికి కేంద్ర మంత్రివర్గ దృష్టికి తీసుకువెళ్ళి అమలుజరిగేలా చర్యలు తీసుకుంటా మని వెంకయ్యనాయుడు హామీ ఇచ్చారు. యానాం లోని అతిపురాతన దేవాలయం అయిన శ్రీ వెంకటే శ్వరస్వామి దేవాలయ పునః నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ. 5 కోట్ల 40 లక్షలు నిధులు మంజూరుచేస్తూ జివో విడదలచేసిందన్నారు. తొలివిడతగా 20 శాతం నిధులు 1 కోటి రూపాయలు ఇచ్చిందన్నారు. ఈ దేవాలయ పునఃనిర్మాణానికి హెచ్ఆర్ కమీషనర్ పిడబ్ల్యుడి. చీఫ్ ఇంజనీరు యానాం వచ్చి పరిశీలించిన అనంతరం సుమారు రూ. 9 కోట్ల 20 లక్షలతో ఇచ్చిన ప్రతిపాదనలు ఈ దేవాలయం పునఃనిర్మాణ పనులు ఒక కమిటీని వేసి వారితో చర్చించిన అనంతరం టెండర్లు పిలిచి పనులచేపట్టి త్వరతగతిన పూర్తిచేసేందుకు చర్యలు చేపడతామన్నారు. అన్నావరం దేవస్థానం టెక్నికల్ నిపుణుల సలహా మేరకు ప్రతిపాదనలను గతంలో ఇవ్వడం జరిగిందన్నారు. అన్ని రాజకీయ పార్టీల నాయకులతోను, దేవస్థాన కమిటీ, ఉత్సవదారులతో, రిటైర్డ్ ఆర్ఎజలతో పాత దేవస్థాన కమిటీ సభ్యులతో ఒక కమిటీని వేసి సలహాలు తీసుకుని రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిన తరువాత బాల దేవాలయం నిర్మించి దాతలు, భక్తులు ఇచ్చిన విరాళాలతో దేవాలయ పునఃనిర్మాణ పనులు భగవంతుని ఆశీస్సులతో మొదలుపెడతామన్నారు. అలాగే 150 సంవత్సరాల చరిత్ర కలిగిన కేథలిక్ చర్చి అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం రూ. 73 లక్షలు నిధులు మంజూరు చేసిందన్నారు. చర్చి అభివృద్ధి పనులకు చర్చి ఫాదర్‌తో చర్చించి అధునాతనంగా నిర్మిస్తామన్నారు. కురసం పేట టైటల్ లాక్ నుండి శివంబాత్ వరకు రూ. 5 కోట్ల 30 లక్షలతో చేపట్టే అభివృద్ధిపనులకు నిధులు మంజూరు చేసిందన్నారు. అలాగే ఏటిగట్టుకు రెండు వైపులా ఫుట్‌పాత్ నిర్మాణపనులు చేపడతామన్నారు. వాక్‌వే సుమారు 5 కిలోమీటర్లు ఉంటుందని చేసేవారికి అనుగుణంగా నిర్మాణ పనులు చేపడతా మన్నారు. పుదుచ్చేరిలో బీచ్ అభివృద్ధి పనులకు రూ. 100 కోట్లతో అధునాతనంగా నిర్మిస్తామన్నారు. ఇండియాలో 12 రాష్ట్రల్లో 10 ప్రాంతాలను పర్యాటక ప్రాంతాలుగా గుర్తించనున్నారని అందులో పుదుచ్చేరి ఒకటన్నారు. ఈ గుర్తింపువస్తే పుదుచ్చేరికి రూ. 500 కోట్లు నిధులు మంజూరు అవుతాయన్నారు. కేంద్ర రైల్వేమంత్రి సురేష్‌ప్రభును కలిసి స్మార్ట్ రైల్వే ప్రాజెక్ట్‌ను మంజూరుచేయాలని కోరామన్నారు. దీనికి అయన సూత్రప్రాయంగా అంగీకరించారన్నారు.

# మద్యం షాపును తొలగించాలంటూ భారీ ఎత్తున మహిళలు రాస్తారోకో, ధర్నా



అమలాపురం: మద్యం షాపును తొలగించా లంటూ భారీ ఎత్తున మహిళలు రాస్తారోకో, ధర్నా చేపట్టారు. అల్లవరం మండలం మొగళ్ళమూరు గ్రామపంచాయితీ పరిధిలోని మద్యంషాపు నిర్వహించడంపట్ల మహిళలు మద్యంషాపు తొలగించాలంటూ ధర్నా నిర్వహించారు. నూతనంగా అమలవుతున్న మద్యం పాలసీ ప్రకారం రహదారికి 500 మీటర్లలో షాపు నిర్వహించాలని నిబంధనల ప్రకారం మొగళ్ళ మూరు, గురుకుల హాస్టల్ రోడ్డులో మద్యంషాపు నిర్వహణ చేపట్టారు. అయితే ఈ షాపు జన నివాసాల మధ్య నిర్వహిస్తున్నారని తక్షణం ఈ షాపును రద్దుచేయాలని దీనివల్ల మా ప్రాంతం లోని ప్రజలు మధ్యానికి బానిస అవుతారని, ఆగ్రామంలోని ప్రజలు మధ్యానికి బానిస కాకుండా ఉండాలంటే షాపును వెంటనే తొలగించాలని నినాదాలుచేపట్టారు. సుమారు గంటసేపు ధర్నా కార్యక్రమంలో రోడ్డుకు ఇరువైపులా వాహనాలు కిలోమీటర్ల మేర నిలిచిపోయాయి. మహిళలు మద్యంషాపు తొలగించాలని భీష్మించుకుని రోడ్డుపైనే ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ మద్యంషాపుకు దగ్గరలో గుడికి దగ్గర ఉండటమే కాకుండా గురుకుల పాఠశాలకు పిల్లలు వెళ్ళే రోడ్డులో ఉందని దీనివల్ల మహిళలకు పిల్లలకు తోగుబోతులవల్ల ఇబ్బందులు ఏర్పడతాయని వెంటనే షాపును తొలగించాలని నినాదాలు చేపట్టారు. అల్లవరం ఎస్ఐ ప్రశాంత్‌కుమార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ధర్నా కార్యక్రమంలో వేలాది మంది మహిళలతోపాటు కట్టా ప్రభావతి, సీత, రామలక్ష్మి, రాజ్యలక్ష్మి, వాణి, మల్లమ్మ, నాగమణి, సత్యనారాయణ, వీరభద్రం, శ్రీనివాస్,జె సత్యనారాయణ, దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### ఇద్దరు ఫీల్డు అసిస్టెంట్లకు షోకాజ్ నోటీసులు జారీ

# 10 మంది మేట్లు తొలగింపు

### కొత్తపల్లి మండల సామాజిక తనిఖీలో అధికారుల వెల్లడి

యు.కొత్తపల్లి : కొత్తపల్లి మండలంలో 2016 మార్చి నుండి 2017 మార్చి 31 వ తేది వరకు చేపట్టిన మహాత్మాగాంధీ గ్రామీణ జాతీయ ఉపాధిహామీ పథక పనులపై కొత్తపల్లి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో డ్వామా అడిషనల్ పిడి శ్యామల, విజిలెన్స్ ఎపిడి శంకరరావు, కాకినాడ డివిజన్ ఉపాధి ఎపిడి బుల్లిబాబు, పింఛన్ల ఎపిడి సోమేశ్వరరావు, కొత్తపల్లి ఎంపిపి పిర్ల సత్యవతి, వైస్ ఎంపిపి అనిశెట్టి సత్యానంద రెడ్డి, ఎంపిడిఓ పాటంశెట్టి నారాయణమూర్తి, ఎపిఓ కిరణ్, ఇసి ఎం.బాలాజీ తదితరులు పాల్గొన్నారు. మండలంలో 17 గ్రామాల్లో 2,531 పనులు చేపట్టినట్లు గ్రామస్థా యిలో సేకరించి సమాచారాన్ని సిబ్బంది తనిఖీ అధికారులకు వివరించారు. ఆయా పనులకు 12 వేల మంది కూలీలు ఉపాధి పొందినట్లు తెలిపారు. వీరికి రోజుకు 150 నుంచి గరిష్టంగా రూ.197ల వేతనంగా చెల్లించినట్లు వివరించారు. 690 మంది కూలీలకు వంద రోజుల ఉపాధి కల్పించినట్లు చెప్పారు. వేసవికాలంలో కూలీలకు ఫిబ్రవరి నుంచి మే నెల వరకు ఆయా నెలల వేసవి తీవ్రతను బట్టి సమ్మర్ అలవెన్స్ మంజూరుచేసినట్లు క్షేత్రసిబ్బంది సామాజిక తనిఖీ సిబ్బందికి వివరించారు. శ్రీరాంపురం, పొన్నాడ గ్రామాలలో జరిగిన ఉపాధి పనుల కొలతల్లో తేడాలు రావడంతో కూలీలకు అధికంగా చెల్లించిన సొమ్మును రికవరీ చేయనున్నట్లు డ్వామా అడిషనల్ పిడి శ్యామల తెలియజేసారు. కూలీల మస్తర్ల విషయంలో నిర్లక్ష్యం వహించిన పది మంది మేట్లను తొలగించినట్లు అడిషనల్ పిడి శ్యామల తెలిపారు. ఈ తనిఖీలో సర్పంచ్‌లు కఠారి రాజబాబు, ఎంపిటిసి సభ్యులు కండేపల్లి నూకరాజు, గుండ్ర జగ్గారావు, ఉప సర్పంచ్ స్వామిరెడ్డి అప్పలరాజు, ఉపాధి టెక్నికల్ సిబ్బంది ఖాజా మొహిద్దీన్, జలీల్ తదితరులు పాల్గొన్నారు.

## 8,10 తేదిల్లో వికాస ఇంటర్వ్యూలు

కాకినాడ : ఈ నెల 8,10 తేదిల్లో వికాస సంస్థ ఆధ్వర్యంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పించడానికి మినీ జాబ్ మేళా, లోకల్ జాబ్ మేళాలను నిర్వహిస్తున్నట్లు వికాస సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ పివిఎస్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. 8న జరిగే ఈ జాబ్‌మేళాలో బిఎస్సీ, బిఏ,బికాం పూర్తి చేసిన అభ్యర్థులు గరల్స్ పాలిటెక్నిక్, శారదాదేవి గుడి వెనుక ఉన్న వికాస శిక్షణ కేంద్రంకు హాజరు కావాలన్నారు. 10న జరిగే లోకల్ మినీ జాబ్ మేళాలో 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఎంబిఏ, ఎంఎస్సీ చదివిన నిరుద్యోగ అభ్యర్థులు ఉదయం 9గంటలకు కాకినాడ కలెక్టరేట్ ఆవరణలో ఉన్న వికాస కార్యాలయంకు రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 8790350088, వికాస సంస్థ వెబ్‌సైటును సంప్రదించాలన్నారు. ఇంటర్వ్యూలకు హాజరయ్యే అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతోపాటు, జిరాక్స్ కాపీలు తీసుకు రావలసి ఉంటుందన్నారు.

## 10నుండి మహాభారతంపై చాగంటి ప్రవచనాలు

కాకినాడ : ఈ నెల 10వ తేది నుండి మహాభారతం ఇతిహాసంపై ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచనకర్త బ్రహ్మశ్రీ డా. చాగంటి కోటేశ్వరరావు ప్రవచనాలు ప్రారంభమవుతాయని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. కాకినాడ భానుగుడి సమీపంలో ఉన్న పోలీసు రిజర్వులైనులోని శ్రీఅయ్యప్ప దేవాలయంలో ఈ నెల 10 నుండి రాత్రి 7గంటలకు ఈ ప్రవచన కార్యక్రమం ఉంటుం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొని మహాభారతంకు సంబంధించిన మరిన్ని విషయాలను తెలుసుకోవాలని కోరారు. ఈ ప్రవచనాలు సుమారు40 రోజులపాటు కొనసాగుతాయని వివరించారు.

# 60 అడుగుల రోడ్డుతో పాతనగరానికి మహర్దశ పడుతుంది

– వాసుపల్లి గణేష్‌కుమార్



విశాఖపట్నం : 60 అడుగుల రోడ్డుతో పాతనగరానికి మహర్దశ పడుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ అన్నారు. 23వ వార్డు, రంగిరీజువీధిలో రూ. 16 లక్షలతో చేపడుతున్న సిసి రోడ్ల అభివృద్ధి పనులకు ఆయన శుక్రవారం శంకుస్థాపన చేశారు. కొత్తగా వేసిన బోరింగును ప్రారంభించారు. బోరింగు పరిసరాలు అపరిశు భ్రంగా ఉండడంతో స్వయంగా పారపట్టుకొని ఆ ప్రాంతాన్ని శుభ్రం చేశారు. పారిశుధ్య సిబ్బంది, అధికారుల నిర్లక్ష్యంపై అసంతృప్తి వ్యక్తంచేశారు. గత పాలకులు ఈ ప్రాంతాన్ని భ్రష్టు పట్టించారని అగ్రహం వ్యక్తంచేశారు. ఈ ప్రాంతం అభివృద్ధి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. అత్యవసర సమయాల్లో ఫైర్, అంబులెన్సు కూడా వెళ్లలేనంతగా ఇరుగ్గా ఈ ప్రాంతం మారిపోయాయని ఆవేదన వ్యక్తంచేశారు. దీనివల్ల బంగారం, పెద్ద వ్యాపార సంస్థలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయని వివరించారు. ఈ ప్రాంతానికి గత వైభవం తీసుకువస్తామని ప్రకటించారు. రోడ్లను విస్తరించడంతో పాటు, పార్కింగ్ స్థలాలు, విశాలమైన ఫుట్‌పాత్‌లు, పచ్చదనంతో అభివృద్ధిచేస్తామన్నారు. కార్యక్రమం లో రామారెడ్డి, కేదారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# స్కూల్ బస్సు ఢీకొని బైకిస్ట్ మృతి



పాయకరావుపేట: విశాఖజిల్లా పాయకరావుపేట మండలం పి. యల్.పురం జాతీయ రహదారిపై మోటార్ సైకిల్ ను ప్రైవేటు పాఠశా లకు చెందిన బస్సు ఢీకొన్న ఘటన లో బైకిస్ట్ ఇసరపు సత్తిబాబు(37) మృతి చెందగా అతని భార్య ధన లక్ష్మి పరిస్థితి విషమంగా వుంది. ఇందుకు సంబంధించిన వివరాల్లో కెళితే పాయకరావుపేట మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన ఇసరపు సత్తిబాబు దినసరి కూలీగా తాపీ పని చేస్తుంటాడు. ఇతని భార్య ధనలక్ష్మి తునిలోని ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తుంది. ఎప్పటిలాగే శుక్రవారం ఉదయం పనికి వెళ్ళేందుకు భార్యాభర్తలు సన్నద్ధమై మోటార్ సైకిల్‌పై తుని వెళ్ళేందుకు బయలుదేరారు. తమ గ్రామం నుంచి కిలో మీటర్ ప్రయాణించి పి ఎల్ పురం జంక్షన్ కు చేరుకోగా అదే సమయంలో తుని వైపు వెళుతున్న చైతన్య స్కూల్ బస్సు మోటార్ సైకిల్‌ను ఢీకోనటంతో బైకిస్ట్ ఇసరపు సత్తిబాబు అక్కడికక్కడే మృతి చెందా డు. ధనలక్ష్మికి తీవ్ర గాయాలవ్వగా 108 వాహనంలో తుని ఏరి యా ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాధమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా వుండటం తో విశాఖపట్నం తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు పాయకరావుపేట ఎస్ ఐ సత్యనారాయణ తెలిపారు. కాగా సత్తిబాబు దంపతులకు ఇద్ద రు కుమార్తెలు వున్నారు. తండ్రి మృతి చెందటం, తల్లి పరిస్థితి విషమంగా వుండటంతో మాకు దిక్కెవరంటూ సత్తిబాబు కుమార్తెలు రోదిస్తుం డటంతో వారిని ఓదార్చటం ఎవరితరం కావటం లేదు. రెక్కాడితేగాని డొక్కాడని చందంగా అసలే అంతంత మాత్రం ఆదాయంతో సతమత మవుతున్న సత్తిబాబు కుటుంబం అతని మరణంతో రోడ్డున పడినట్లైంది.

## నేడు ఈస్ట్‌కోస్ట్ మెరీటైమ్ అకాడమీ సెమినార్

విశాఖపట్నం : షిపింగ్ అండ్ లాజిస్టిక్ అనే అంశంపై ఈ నెల 8న డాల్ఫిన్ హెూటల్‌లో సెమినార్ నిర్వహిస్తున్నట్లు ఈస్ట్‌కోస్టు మేరీటైమ్ అకాడమీ డైరెక్టర్ జె. శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక హెూటల్‌లో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉపాధి అవకాశాల కొసం ఈ సెమినార్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ ఏడాది విశాఖలోని వన్‌టౌన్ ప్రాంతంలో తమ అకాడమిని ప్రారంభించామని చెప్పారు. ఇకపై ప్రతినెలా విద్యార్థుల కోసం పలు అంశాలపై సెమినార్లను నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ వి. గాయత్రి, జి. శ్రీనివాసు, ప్రతినిధి జగద్ధాత్రి పాల్గొన్నారు.

## పంచాయితీల కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా "రాయపాటి"

ఆలమూరు : ఆలమూరు మండల పంచాయితీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడిగా చెముడులంక పంచాయితీ కార్యదర్శి రాయిపాటి నాగ వీరవెంకట సత్యనారాయణ ఎంపికయ్యారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో నిర్వహించిన పంచాయితీ కార్యదర్శుల సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఉపాధ్యక్షుడిగా ఎస్.వీర్రాజు (పెదపళ్ల), కార్యదర్శిగా ఎ.పి.ఎల్. నరసింహారావు, (మోదుకూరు) సంయుక్త కార్యదర్శిగా బి.వి. ప్రసాద్‌బాబు (జొన్నాడ), కోశాధికారిగా యు.రేణుక (మూలస్థానం) లను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

# 50రోజులు అనంతరం జొన్నాడ ఇసుక ర్యాంపు ప్రారంభం



ఆలమూరు : మండల పరిధిలోని జొన్నాడ ర్యాంపును కేటాయించిన ఇసుక లక్ష్యం పూర్తి కావడంతో గత మే నెల 16వ తేదీన మూసివేసారు. దీంతో మండలంలో ఇసుక కొరత ఏర్పడి గృహ నిర్మాణదారులు ఇబ్బందులు ఎదుర్కోవడంతో ప్రజాప్రతినిధులు, అధికారులు, ర్యాంపును తెరిచేందుకు తీవ్రంగా కృషి చేసారు. ఎట్టకేలకు 50 రోజులు అనంతరం గురువారం తహశీల్దారు కె.పద్మావతి, ఎంపిడిఓ నాతి బుజ్జి, ఎస్.ఐ. పి.దొరరాజు ల త్రిసభ్య కమిటీ పర్యవేక్షణలో ఈ ర్యాంపును తెరిచారు. జిల్లాలో చాలా ఇసుక ర్యాంపులు గోదావరి వరదనీరు ప్రవేశించడంతో జొన్నాడ ర్యాంపునకు భారీగా వాహనాలు తరలివచ్చాయి. ట్రాక్టర్లు, లారీలు అధికసంఖ్యలో ర్యాంపుకు రావడంతో త్రవ్వకాలు ప్రాంతం నుండి 2 కిలోమీటర్లు మేర వాహనాలు బారులు తీరాయి. గురువారం నాడు అయితే 75 వాహనాలకు ఎగుమతులు జరుగగా శుక్రవారం నాడు 260 వాహనాలకు ఇసుక ఎగుమతులు జరిగినట్లు నిర్వాహకులు తెలిపారు. ఇంకా సుమారు 300 వాహనాలు బారులు తీరి వుండిపోవడంతో వాహనదారలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే ర్యాంపులో గతంలో 3 ప్రాంతాలలో త్రవ్వకాలు జరుగడంతో ఇసుక ఎగుమతులు త్వరితగతిన జరిగాయి. ఇప్పుడు గోదావరి నీరు ప్రవహించడంతో ఒకే ప్రాంతంలోనే త్రవ్వకాలు జరుగుతున్నాయని, దీంతో ఎగుమతులు వేగంగా జరుగటం లేదని నిర్వాహకులు వివరించారు. ప్రస్తుతం 10 జట్లు వరకు 300 మంది లేబర్ పనిచేస్తున్నారని వారు అన్నారు.

# గవర్నర్ నామినేటెడ్ ఎమ్మెల్యేలను నియమించడం ఏకపక్షం

– మంత్రి మల్లాడి

యానాం : పుదుచ్చేరిలో బిజెపి నేతలను నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా నియమించడం పుదుచ్చేరి లెఫ్టనెంట్ గవర్నర్‌ది ఏకపక్ష నిర్ణయం అని పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావు ఆరోపించారు. నామినేటెడ్ ఎమ్మెల్యే లను స్వాతంత్ర్యం వచ్చిన తరువాత అధికారంలో ఉన్న ప్రభుత్వం సిఎం, మంత్రులు గవర్నకు సిఫార్సుచేసిన వారిని కేంద్ర హెూంశాఖకు పంపించవలసి ఉంటుందని అలాకాకుండా గవర్నర్ కిరణ్‌బేడి బిజెపి నేతలకు రాజ్యాంగ హక్కులకు త్రిలోదకాలుఇస్తూ ఏకపక్షంగా ఎవరి అనుమతులు లేకుండా సిఫార్సుచేసి అనుమ తులు తీసుకొచ్చి ప్రమాణ స్వీకారానికి స్పీకర్‌కు తెలియజేయకుండా అప్పటికప్పుడు గవర్నర్ బంగ్లాలో ప్రమాణస్వీకారం చేయించడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఒక సభ్యుడ్ని నియమించేటప్పుడు పోలీసు రిపోర్టు తీసు కొవలసి ఉందని ఇవిఏవీ చూడకుండా ఇద్దరు బిజేపీ నేతలలుపై కేసులున్నవారిని నామినేటెడ్ ఎమ్మెల్యేలుగా ఎంపికచేయడం చెల్లదన్నారు. రాజ్యాంగ విలువలను పాటించకుండా వన్‌మేన్ ఆర్మీలా వ్యవహరించారని ఆరోపించారు. యానాంకు సంబంధించిన అభివృద్ధి పనుల ఫైళలను నిలుపుదలచేసి అడ్డుకుంటున్నార న్నారు. కేంద్రం నుంచి ఒక పైసా కూడా తీసుకురాకుండా అడ్డుకుంటూ నియంతలా వ్యవహరిస్తున్నారన్నారు.

నామినేటెడ్ ఎమ్మెల్యే లకు ఓటింగ్ పవర్ లేదని రాష్ట్రపతి ఎన్నికల్లో వీరికి ఓటువేసే అర్హతలేదన్నారు. 17న రాష్ట్రపతి ఎన్నికల్లో పుదుచ్చేరి నుండి కాంగ్రెస్ రాష్ట్రపతి అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలవుతాయని ఆశాభావం వ్యక్తచేశారు. ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీలోని ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో కలవడానికి సిద్ధంగా ఉన్నారు. వీరు గతంలో కాంగ్రెస్‌పార్టీలో ఉన్నవారే అన్నారు.

## పి.హెచ్.సి., హైస్కూల్‌ను సందర్శించిన

– సిడిఓ శ్రీరామచంద్రమూర్తి

ఆలమూరు : సీజనల్‌గా వచ్చే అంటువ్యాధులు ప్రబలకుండా వైద్య, పంచాయితీరాజ్ తదితర శాఖలు సమన్వయంతో చూడాలని నియోజకవర్గ అభివృద్ధి అధికారి శ్రీరామచంద్రమూర్తి సూచించారు. శుక్రవారం మండల పరిధిలోని చెముడులంక హైస్కూల్‌ని సందర్శించి అక్కడ నిర్వహించే మధ్యాహ్న భోజనపధకంలో విద్యార్దులకు అందించే ఆహార పదార్థాలను, పరిసరాలను పరిశీలించారు. అనంతరం చొప్పెల్ల ప్రాధమిక ఆరోగ్యకేంద్రాన్ని సందర్శించి, అక్కడ జరుగుతున్న వైద్యసేవలను పరిశీలించి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ నాతి బుజ్జి, ఈఓపిఆర్‌డి పి.బొజ్జిరాజు, చెముడులంక సర్పంచ్ బుడ్డిగ వీరవెంకట్రావు, పి.హెచ్.సి. అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆకుల రామకృష్ణ, మెర్ల గోపాలస్వామి, కార్యదర్శి ఆర్.ఎన్.వి.వి. సత్యనారాయణ, ఎమ్.శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

# ప్రేమ, పెళ్లి మధ్య సంఘర్షణ

## 'నిన్ను కోరి' రివ్యూ




జెంటిల్మన్, నేను లోకల్ లాంటి హిట్స్ నాని, సరైనోడుతో ఆది పినిశెట్టి, జెంటిల్మన్‌తో నివేద థామస్ మంచి జోష్ మీద ఉన్నారు. ఈ ముగ్గురు కలిసి చేసిన తాజా సినిమా 'నిన్ను కోరి'. ప్రేమించి పెళ్లి చేసుకోవడం, పెళ్లి చేసుకొని ప్రేమించుకోవడం అనే రెండు రకాల కాన్సెప్ట్‌లతో ఈ చిత్రాన్ని నూతన దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు. రాధాకల్యాణం, అభినందన, మౌనరాగం లాంటి సినిమాల ఛాయలు నిన్నుకోరి చిత్రంలో కనిపిస్తాయి. సినిమాలకు మూలధనమైన ప్రేమ కథలను మళ్లీ మళ్లీ చూపించినా ఏదో పాయింట్ కనెక్ట్ చేసుకొని ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకం సినీ నిర్మాత, దర్శకులకూ ధీమా ఉంటుంది. ఆ క్రమంలో వచ్చిన సినిమానే నిన్ను కోరి. విభిన్నమైన ప్రాతలను ఎంచుకొని హిట్లు సొంతం చేసుకొంటున్న నేచురల్ స్టార్ నాని నిన్నుకోరి చిత్రంలో భగ్న ప్రేమికుడిగా నటించారు. భారీ అంచనాలతో వచ్చిన నిన్ను కోరి చిత్రం ఏ మేరకు ఆకట్టుకొన్నాయో తెలుసుకోవాలంటే కథ గురించి తెలుసుకోవాల్సిందే.

ఉమా అలియాస్ ఉమా మహేశ్వర్‌రావు (నాని) వైజాగ్ యూనివర్సిటీ స్టూడెంట్. పల్లవి ఓ కాలేజిలో చదివే స్టూడెంట్. పల్లవికి డ్యాన్స్ నేర్చుకోవాలనే కోరిక ఉంటుంది. స్వతహాగా ఉమ మంచి డ్యాన్సర్ కావడంతో పల్లవి ఆయన వద్ద డ్యాన్సర్‌గా చేరుతుంది. ఉమ, పల్లవి మధ్య ఏర్పడిన పరిచయం ప్రేమగా మారుతుంది. ఓ దశలో ఉమ ఏకంగా పల్లవి ఇంటిపై ఉండే పెంట్ హౌస్‌లో అద్దెకు దిగుతాడు. దాంతో పల్లవి తండ్రి, బావ (మురళీ శర్మ, ప ృథ్వీ)తో పరిచయం పెరుగుతుంది. పల్లవి ఇంట్లో ఓ సభ్యుడిగా మారిపోతాడు. అన్ని సక్రమంగా సాగిపోతుండగానే ఉమ ఢిల్లీ యూనివర్సిటీలో పీహెచ్‌డీ కోసం పల్లవిని వదిలేసి వెళ్తాడు. ఈలోగా పల్లవి పెళ్లి (అరుణ్)తో జరిగిపోతుంది. పల్లవి, అరుణ్ అమెరికాలో సెటిల్ అవుతారు. పీహెచ్‌డీ పూర్తి చేసుకొన్న ఉమ కూడా అమెరికాలోనే ఉద్యోగం చేస్తుంటాడు. ఓ దశలో పల్లవికి దూరమైన బాధతో ఉమ ఉద్యోగం వదిలేసి తాగుడు బానిస అవుతాడు.

ఉమ గురించి తెలుసుకొన్న పల్లవి.. అరుణ్‌కు ఒప్పించి తన ఇంట్లోకి తీసుకొస్తుంది. నేను లేకుండా నీవు సుఖంగా బతుకలేవు అని పల్లవితో ఉమ అంటాడు. పెళ్లి తర్వాత మేము చాలా సంతోషంగా ఉంటున్నాం. కావాలంటే నీవు మమ్మల్ని చూస్తే అది నీకే అర్ధం అవుతుంది అని చెప్తుంది. కానీ ఉమ అంత తేలిగ్గా నమ్మడు. ఈ పరిస్థితుల్లో అరుణ్ ఒప్పించి ఉమను తన ఇంట్లో పదిరోజులు ఉండేందుకు పల్లవి తీసుకొస్తుంది. ఈ లోగా అరుణ్‌కు మరో మహిళతో సంబంధం ఉందనే విషయం తెలుస్తుంది. మరో మహిళతో అరుణ్‌కు నిజంగానే రిలేషన్ ఉందా? అరుణ్‌కు అలాంటి రిలేషన్ ఉంటే ఏమైంది ? ఆ పది రోజుల్లో అరుణ, పల్లవిల మధ్య ప్రేమను చూసి మనసు మార్చుకొన్నాడా? పల్లవి, ఉమ మధ్య ఉన్న ప్రేమను చూసి అరుణ్ మనసు మార్చుకొన్నాడా? చివరకు పల్లవి, ఉమ ఒక్కటవుతారా? లేక పల్లవి, అరుణ్ భార్యభర్తలుగానే మిగిలిపోతారా? అనే ప్రశ్నలకు సమాధానమే నిన్ను కోరి చిత్రం.

నిన్ను కోరి సినిమా పల్లవి, అరుణ్ వివాహ వార్షికోత్సవంతో ప్రారంభమవుతుంది. వారి మధ్య ఉన్న ప్రేమ, అనురాగం, ఆప్యాయతలు చకచకగా సన్నివేశాల రూపంలో సాగిపోతాయి.



కానీ తన ప్రేమికుడు నాని కష్టాల్లో ఉన్నాడని తెలుసుకొన్న నివేదా భర్త ఆదికి చెప్పకుండా అక్కడకు వెళ్తుంది. అక్కడే ప్రేక్షకుడికి ట్విస్ట్ ఇస్తాడు దర్శకుడు. అక్కడి నుంచి కథ అమెరికా నుంచి వైజాగ్‌కు చేరుకొంటుంది. తొలిభాగంలో నాని, నివేద ప్రేమ, వారి రొమాన్స్ చక్కగా చిత్రీకరించాడు. ఓ కారణంగా తన కెరీర్ కోసం ప్రేమను త్యాగం చేయడానికి సిద్ధపడిన నాని ఢిల్లీకి వెళ్లిపోతాడు. ఆ తర్వాత నివేద, ఆదిల పెళ్లి జరిగిపోవడం లాంటిని మంచి కథనంతో సినిమా పరుగులు పెడుతుంది. ఇంటర్వెల్ ముందు సీన్‌లో నివేదా, ఆది ఇంటికి నాని చేరుకోవడంతో కథ కొత్త మలుపు తిరుగుతుంది.

రెండో భాగంలో సినిమా ఆసక్తికరంగా ప్రారంభమవుతుంది. నివేదా, ఆది ఎప్పుడు విడిపోతాడా అని నాని ఎదురు చూస్తుంటాడు. తమ ప్రేమను చూసి నాని ఎప్పుడు రియలైజ్ అవుతాడు అని నివేదా ఆది చూస్తుంటాడు. ఇలా మూడు పాత్రల మధ్య సంఘర్షణతో సినిమా సాగుతుంటుంది. కానీ రొటీన్ కథకు ఎలాంటి నావెల్ ట్రీట్‌మెంట్ లేకపోవడంతో సినిమా నత్త నడకన సాగినట్టు అనిపిస్తుంది. సినిమాను క్లైమాక్స్ వరకు లాగడానికి అమెరికాలో బ్రేకప్ వ్యవహారాలకు సంబంధించిన రెండు ఏపిసోడ్స్‌తో కాలక్షేపం జరుగుతుంది. కానీ కథలో ఇంట్రెస్టింగ్ పాయింట్ లేకపోవడంతో చాలా రొటీన్ వ్యవహారంగా సాగిపోతుంటుంది. ఓ దశలో ఇదే గొడవరా బాబు అనే ఫీలింగ్ కలుగుతుంది. చివరకు రొటీన్ ముగింపుతో నిన్ను కోరి ముగియడంతో ప్రేక్షకుడు ఊపిరి పీల్చుకోవడం జరుగుతుంది. చాలా రొటీన్ కథకు నాని, నివేదా, ఆది, మురళీశర్మ లాంటి టాలెంటెడ్ నటులతో సినిమా నిలబడిందనే ఫీలింగ్ కలుగుతుంది.

ప్రేమించి పెళ్లి చేసుకోవడం కంటే పెళ్లి చేసుకొని ప్రేమించాలి అనే సింగిల్ లైన్ కథకు తనదైన శైలిలో దర్శకుడు శివ నిర్వాణ సన్నివేశాలను అల్లుకొన్నాడు. బలమైన డైలాగ్స్‌తో అక్కడక్కడ మంచి ఫీలింగ్‌ను కలిగించాడు. కానీ రొటీన్ పాయింట్‌ను కొత్తగా చూపించడంలో కాస్త తడబడ్డాడు. నాని, ఆది, నివేదా లాంటి ఆర్టిస్టుల ఫెర్మార్మెన్స్‌తో తనలోని లోపాలను దర్శకుడు కప్పిపుచ్చుకొన్నాడు. తొలి సినిమాకే మంచి బడ్జెట్, అమెరికా లాంటి కాస్ట్‌లీ లొకేషన్స్, మంచి కెమెరామెన్ ఇవన్ని దర్శకుడికి కలిసి వచ్చే అంశాలు. కానీ నాని గత సినిమాలు ప్రేక్షకుడిని మెప్పించిన విధంగా నిన్ను కోరి లేకపోవడం కొంచెం డిజాపాయింట్‌మెంట్.

# అమ్మ ప్రేమకు ప్రతిరూపం

## 'మామ్' రివ్యూ



సిల్వర్ స్క్రీన్‌పై గ్లామర్, యాక్టింగ్‌తో ఆకట్టుకున్న అదుతేమైన నటి శ్రీదేవి అంటే ఎలాంటి సందేహం అక్కర్లేదు. తన 53 ఏళ్ల వయసులో శ్రీదేవి నట జీవితం 50 ఏళ్లు. మూడేళ్ల వయసులో 1967 జూలై 7వ తేదీన శ్రీదేవి తొలిసారి కెమెరా ముందుకు వచ్చింది. అప్పటి నుంచి ఐదు దశాబ్దాలపాటు వెండితెర దేవతగా ప్రేక్షకుల నీరాజనాలు అందుకొన్నారు. బాలీవుడ్ నిర్మాత బోనికపూర్‌తో వివాహం తర్వాత కొన్ని సంవత్సరాలు నటజీవితానికి తాత్కాలికంగా స్వస్తి చెప్పిన శ్రీదేవి ఇంగ్లీష్ వింగ్లీష్ చిత్రంతో సెకండ్ ఇన్సింగ్స్ ప్రారంభించింది.

50 ఏళ్ల నటప్రస్థానాన్ని పురస్కరించుకొని శ్రీదేవి భావోద్వేగమైన కథతో మామ్‌గా జూలై 7వ తేదీన మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మామ్ చిత్రం శ్రీదేవికి 300వ చిత్రం కావడం విశేషం. ఈ చిత్రంలో మానసిక సంఘర్షణ గురైన తల్లి పాత్రను ధరించింది. భర్త బోని నిర్మాణ సారథ్యంలో రూపుదిద్దుకొన్న ఈ చిత్రంలో శ్రీదేవి ప్రేక్షకులను ఏలా మెప్పించింది అని తెలుసుకోవాలంటే కథలోకి వెళ్లాల్సిందే.

దేవిక (శ్రీదేవి) ఢిల్లీలోని ఓ స్కూల్‌లో టీచర్. సవతి తల్లి అయిన దేవకి అంటే కూతురు ఆర్య సభర్వాల్ (సజల్ అలీ)కు ఇష్టముండదు. తల్లిగా ఆమెను అంగీకరించదు. ఇద్దరి మధ్య ఓ రకమైన విభేదాలు ఉంటాయి. ఈ క్రమంలో వాలైంటైన్స్ డేను పురస్కరించుకొని ఓ ఫామ్ హౌస్‌లో జరిగే పార్టీకి ఆర్య వెళ్తుంది. ఆ పార్టీలో నుంచి ఆర్యను జగన్ (అభిమన్యు సింగ్) గ్యాంగ్ (మరో ముగ్గురు) ఎత్తుకెళ్లి కారులో సామూహిక మానభంగం చేస్తారు. తన కూతురుకు జరిగిన దారుణాన్ని చూసిన దేవకి తీవ్రమైన భావోద్వేగానిక గురవుతుంది. పోలీసుల కేసు నమోదు, కోర్టు విచారణలో తప్పుడు సాక్ష్యాలతో నిందితులు కేసును సురక్షితంగా తప్పించుకొంటారు.

అన్యాయానికి గురైన కూతురికి న్యాయం జరుగుతుందని భావించిన దేవకి కుటుంబం ఊహించని షాక్ గురవుతుంది. ఆ పరిస్థితుల్లో దేవకి కుటుంబం ఎలా రియాక్టైంది? నిందితులపై ఎలా ప్రతీకారం తీర్చుకుంది. లైంగిక దాడి దారుణానికి గురైన ఆర్య పరిస్థితి ఏమిటి? ఆర్యపై దాడికి పాల్పడిన నలుగురు వ్యక్తులపై దేవకి ఏమి చేసింది. తన పగ, ప్రతీకారంలో డీకే (నవాజుద్దీన్ సిద్ధిఖీ) ఎలా తోడ్పాటునందించాడు. ఈ కథలో సీబీఐ అధికారి ఫ్రాన్సిస్‌గా నటించిన అక్షయ్ ఖన్నా పాత్ర ఏమిటి. భావోద్వేగమైన కథకు దర్శకుడు రవి ఉద్యవార్ ఎలాంటి ముగింపు ఇచ్చాడు. దేవకిని ఆర్య అమ్మా అని పిలువడానికి దారితీసిన పరిస్థితులేంటి అనే ప్రశ్నలకు సమాధానమే మామ్ చిత్ర కథ.

# సౌతిండియా మొత్తం 'జై' కొట్టే రికార్డ్....

యంగ్ టైగర్ జూ ఎన్టీఆర్ నటించిన 'జై లవ కుశ' చిత్రంలో 'జై' పాత్రను పరిచయం చేస్తూ గురువారం సాయంత్రం 5.22 గంటలకు విడుదల చేసిన టీజర్ ఇంటర్నెట్లో సంచలనం క్రియేట్ చేసింది. 24 గంట్లోలనే 7.8 మిలియన్ వ్యూస్ సాధించి...... సౌతిండియాలో ఫాస్టెస్ట్ వ్యూస్ సాధించి టీజర్‌గా రికార్డులకెక్కింది. టీజర్‌కు ఇంత భారీ రెస్పాన్స్ రావడంపై ఎన్టీఆర్ స్పందించారు. టీజర్ ఇంత పెద్ద హిట్ కావడానికి కారణమైన అభిమానులు, స్నేహితులు, మీడియాకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. సౌతిండియాలో ఇప్పటి వరకు హయ్యెస్ట్ డిజిటల్ వ్యూస్ సాధించి టీజర్ గా రికార్డు సాధించింది. ఈ రికార్డు అందుకోవడానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు అంటూ ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థ ట్వీట్ చేసింది. టీజర్ ఇంత పెద్ద హిట్ కావడానికి కారణమైన అభిమానులు, స్నేహితులు, మీడియాకు ఎన్టీఆర్ ధన్యవాదాలు తెలిపారు. మీ అభిమానం ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ లవ్ యూ ఆల్ అంటూ ట్వీట్ చేశారు.



# దీపికా ఏంటా రేటూ..?

దక్షిణ భారత చిత్రపరిశ్రమ బాలీవుడ్‌పై వేసిన తిరుగులేని స్టాంప్‌లలో దీపికా పదుకొనే ఒకరు. ఆమె అంగీకరించి సైన్ చేస్తే చాలు వందకోట్ల రాబడి తమ సినిమాకు గ్యారంటీ అంటూ వెంటబడే నిర్మాతలు కోకొల్లలు. సంవత్సరాలుగా నిర్మించుకుంటున్న కెరీర్ పీక్ స్టేజీలో ఉంటున్న దీపిక ఒక సినిమాతో తనకు కలుగుతున్న ఆర్ధికపరమైన నష్టాన్ని మరొకరూపంలో తీర్చుకోవాలని చూస్తున్నట్లు సమాచారం. తన ఫేస్ వాల్యూను ఆమె ఏ స్థాయికి పెంచేసిందంటే ఇదివరకు తీసుకునే రెమ్యున రేషన్ కంటే మూడు రెట్లు అమాంతం పెంచేసింది. దీపిక ఇంత డిమాండ్ చేయడానికి కారణం సంజయ్ లీలా బన్సాలీ డైరెక్షన్‌లో చేస్తోన్న 'పద్మావతి' అని టాక్. ఈ సినిమా కోసం ఏకంగా 200రోజులకి పైగా డేట్స్ ఇచ్చేసిందట. అందుకుగాను 12 కోట్లు పుచ్చుకున్నారని భోగట్టా. అయితే, కొన్ని సినిమాలు వదులుకోవాల్సి వచ్చిందట. ఆ నష్టాన్ని భర్తీ చేయాలంటే తదుపరి చేయనున్న సినిమాలకు కూడా 12 కోట్లు తీసుకోవాల్సిందేనని ఫిక్స్ అయ్యిందట. కానీ, నిర్మాతలు మాత్రం దీపికాకు అంత ఇవ్వడానికి ఫిక్స్ అవ్వడంలేదని సమాచారం. 'బాజీరావ్ మస్తాని' సినిమా కోసం 10 కోట్ల పారితోషికం తీసుకున్న ఆమె, ఆ తరువాత సినిమా కోసం 12 కోట్ల పారితోషికాన్ని తీసుకుంది. ఇప్పటి వరకూ ఇండియాలో ఓ హీరోయిన్ తీసుకున్న హయ్యెస్ట్ రెమ్యునరేషన్ "బాజీ రావ్ మస్తానీ" కోసం దీపిక అందుకున్నదే. ఇదీ ఇప్పుడు దీపికా కి ఉన్న డిమాండ్

బాలీవుడ్ లో కొంతమంది హీరోలు తీసుకునే పారితోషికం కన్నా ఇది ఎక్కువే. అంతెందుకు ఇదే సినిమాలో నటిస్తున్న హీరోలంకటే దీపికా పారితోషికమే ఎక్కువ కావడం ఆశ్చర్యాన్ని కలిగించే విషయం. బాలీవుడ్ లో హీరోలకి మించి ఒక హీరోయిన్ ఎక్కువ రెమ్యునరేషన్ తీసుకోవడం నిజంగా విశేషమే. అదే విషయాన్ని ఇప్పుడు అంతా చర్చించుకుంటున్నారు.





*బీజేపీ పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 117 వ జన్మదినోత్సవం సందర్భంగా బీజేపీ సిటీ మహిళామోర్చా అధ్యక్షురాలు ప్రేమకుమారి ఆధ్వర్యంలో ఒక మనిషి ఒక చెట్టు నినాదంతో గ్రేటర్ వైజాగ్ 59 వ డివిజన్ నాతయ్యపాలెం ప్రభుత్వ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింధి. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మహిళామోర్చా సభ్యులు లలిత,సంతోషి,పాఠశాల ఉపాద్యాయులు, పెద్దసంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.*

# ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో రక్తదాన శిబిరం





విశాఖపట్నం : ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో గల ఎటీసీ భవనంనందు శుక్రవారం ఉదయం రక్తదాన శిబిరాన్ని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సంస్థ సామాజిక బాధ్యతగా ఘనంగా నిర్వహించింది. సంస్థ డైరెక్టర్లు బి. శేషుకుమార్, టి.వి. ఎస్. చంద్రశేఖర్‌లు రక్తదాన శిబిరాన్ని ప్రారంభిం చారు. అనంతరం రక్తదానం వలన ప్రయోజనాలను వివరించారు. కార్పొరేట్ కార్యాలయంలో పనిచేస్తున్న ఉద్యోగుల తోపాటు కాంట్రాక్ట్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది కూడా రక్తదానం చేయటానికి ముందుకు వచ్చారు. ఈ రక్తదానంలో పాల్గొన్న వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులైన డాక్టర్ ఎం. లక్ష్మి. పిఆర్ఓ ఎస్.కె.ఎల్ రావుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి రక్తదానం చేసినవారికి ప్రసంశా పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొని రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన వారందరినీ డైరెక్టర్లు బి. శేషుకుమార్, టి.వి.ఎస్. చంద్రశేఖర్‌లు అభినందనలు తెలియజేశారు.

# ఐఐటీల్లో ప్రవేశాల ప్రక్రియపై సుప్రీం స్టే



దిల్లీ: దేశంలో ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలైన ఎన్ఐటీలు, ఐఐటీల్లో ప్రవేశాల ప్రకియను నిలిపివేస్తూ సుప్రీం కోర్టు మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఈ ఏడాది జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు హాజరైన విద్యార్థులందరికీ బోనస్ మార్కులు కలపడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై జస్టిస్ దీపక్ మిశ్రా నేతృత్వంలోని ధర్మాసనం శుక్రవారం విచారణ చేపట్టింది. ఏడు ప్రశ్నలకు సంబంధించిన సమాధానాలు ఆన్సర్ కీలో గల్లంతయ్యాయి. దీంతో అందరికీ సమానంగా ఆ మార్కులను కలిపేందుకు నిర్ణయించిన నేపథ్యంలో ఐశ్వర్య అగర్వాల్ అనే విద్యార్థిని ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై శుక్రవారం విచారణ జరిపిన న్యాయస్థానం ఐఐటీ ప్రవేశ ప్రక్రియను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు అడ్మిషన్లు చేపట్టరాదంది. అనంతరం ఈ కేసు విచారణను సోమవారానికి వాయిదా వేసింది.

# సరుకులపై జీఎస్‌టీ ధరలు లేకుంటే జైలుకే!

## రామ్‌విలాస్ పాశ్వాన్



దిల్లీ: వినియోగదారుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని వస్తు సేవల పన్ను (జీఎస్‌టీ) శ్లాబుల్లోని కొత్త ధరలను ఇప్పటికే ఉన్న సరుకులపై ముద్రించాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి రామ్ విలాస్ పాశ్వాన్ దుకాణాదారులు, వ్యాపారులకు స్పష్టం చేశారు. లేదంటే లక్ష రూపాయల జరిమానా, జైలు శిక్ష విధిస్తామని హెచ్చరించారు. కొత్త ధరలతో పాత సామగ్రిని సెప్టెంబర్ లోపు అమ్ముకోవాలని తయారీ దారులకు ప్రభుత్వం గడువు విధించింది.

జీఎస్‌టీ అమలుతో తలెత్తిన సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల మంత్రిత్వ శాఖ హెల్ప్‌లైన్ సేవలను 14 నుంచి 60 పెంచింది. ఇప్పటికే 700కు పైగా వచ్చిన సందేహాలను ఫైనాన్స్ నిపుణుల ద్వారా నివృత్తి చేస్తున్నారు.

అమ్ముడుపోని సరుకులపై సవరించిన ధరలు ముద్రించాలని ఇప్పటికే సంస్థలను ఆదేశించాం. కొత్త ధరలతో స్టిక్కర్లు అంటిస్తే వినియోగదారులకు అవి జీఎస్‌టీ ధరలని తెలుస్తుంది. ఇది తప్పనిసరి.

లేదంటే కఠిన చర్యలు తీసుకొంటాం. తొలుత రూ.25,000, రెండోసారి రూ.50,000 ఆ తర్వాత లక్ష రూపాయల జరిమానా విధిస్తారు.

అప్పటికీ మారకపోతే జైలుశిక్ష విధిస్తాం. ప్రారంభ దశలో జీఎస్‌టీ అమల్లో ఇబ్బందులు ఉంటాయి. అవన్నీ త్వరలోనే పరిష్కారం అవుతాయి.

ఫైనాన్స్, వినియోగదారుల సహా అన్ని మంత్రిత్వ శాఖలు వ్యాపారులు, వినియోగదారుల సమస్యలు తీర్చేందుకు సిద్ధంగా ఉన్నాయి అని పాసవాన్ అన్నారు.

# కోహ్లి శతకం... సిరీస్ భారత్ కైవసం







జమైకా: విండీస్‌పై భారత్ అద్భుత విజయం సాధించింది. భారత్‌తో సిరీస్ సమమే లక్ష్యంగా బరిలోకి దిగిన వెస్టిండీస్ ఏస్ పేసర్లు మహ్మద్ షమి (4/48), ఉమేష్ యాదవ్ (3/53) ధాటికి విలవిల్లాడింది. ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా గురువారం ఇక్కడ జరిగిన ఆఖరి మ్యాచ్‌లో ఆతిథ్య విండీస్ భారీ స్కోరు అవకాశాలను ఈ ఇద్దరూ దెబ్బకొట్టారు. సిరీస్ నిర్ణాయక ఐదో వన్డేలో టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న వెస్టిండీస్ నిర్ణీత ఓవర్లలో తొమ్మిది వికెట్లకు 205 పరుగులు మాత్రమే చేసింది. షై హోప్ (51), కైల్ హోప్ (46) రాణించారు. కెప్టెన్ జాసన్ హోల్డర్ (36), రోవ్‌మన్ పావెల్ (31) ఫర్వాలేదనిపించారు. మూడు వికెట్లు పడగొట్టిన ఉమేష్ యాదవ్ ఆరంభంలో విండీస్‌కు బ్రేకులు వేయగా.. ఆఖర్లో అదరగొట్టిన షమి నాలుగు వికెట్లు పడగొట్టి సత్తా చాటాడు. అనంతరం 206 పరుగుల ఛేదనకు దిగిన భారత్ సులువుగా లక్ష్యాన్ని అధిగమించింది. నాలుగో వన్డేలో అనూహ్య విజయం సాధించిన విండీస్ చివరి వన్డేలో ఆ పోరాట పటిమ చూపించలేకపోయింది.

గత మ్యాచ్‌లో లాగే ఛేదనలో భారత్‌ను కట్టడి చేసి సిరీస్‌ను సమం చేయాలనుకున్న విండీస్కు విరాట్ చుక్కలు చూపించాడు.

ఈ మ్యాచ్‌లో విరాట్ కోహ్లి(111 నాటౌట్: 115 బంతుల్లో 12x4, 2x6) అజేయ శతకం ముందు విండీస్ టార్గెట్ తేలిపోయింది. విరాట్ కోహ్లి శతకం, దినేశ్ కార్తిక్ అర్ధశతకంతో రాణించడంతో భారత్ 36.5 ఓవర్లలో రెండు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని అలవోకగా ఛేదించింది.

దీంతో వెస్టిండీస్‌పై 8 వికెట్ల తేడాతో భారత్ ఘనవిజయాన్ని సొంతం చేసుకుంది. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌ను విరాట్ కోహ్లి అందుకోగా.. మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డును ఆజింక్య రహానె దక్కించుకున్నాడు.

## ఈనెల 9న ఋషికేశ్‌లో స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు

# చాతుర్మాస దీక్ష నిర్వహణ



విశాఖపట్నం: షణ్మత స్థాపనాచార్య జగద్గురు శంకరాచార్య విశాఖ శారదాపీఠాధిపతులు స్వరూపానందేంద్ర సరస్వతీ మహాస్వామివారు శుక్రవారం ఋషికేశ్‌లో పవిత్ర గంగానది తీరమున పూర్వాశ్రవమంలో ఎంతో ఉన్నత చదువులు చదివిన శ్రీధర్‌శర్మకి స్వామివారు సన్యాసాశ్రమం అనుగ్రహించారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ ప్రాపంచిక విషయాలపై కలత చెంది స్వామి వారి చెంతకు చేరి ఋషికేశ్, కాశీ, హరిద్వార్ వంటి ప్రాంతాలలో సంచరించి గత నాలుగు సంవత్సరాలుగా స్వామి వారి దగ్గర వేదాంతం అభ్యసించి నేడు వైరాగ్యనందేంద్ర సరస్వతీస్వామిగా యోగాపట్టా పొందారు. దేశంలోని వివిధ గిరిజన ప్రాంతాలలో సంచరించి హైంధవ మతం వ్యాప్తి చేయుటకు అలాగే అన్యమత ప్రచారం జరగకుండా చూడవలసినదిగా స్వామివారు వైరాగ్యనందేంద్ర సరస్వతీస్వామికి సూచించారు. అందుకు జగద్గురువులైన తమరు చెప్పిన విధంగా ఈ రెండు మాసములు చాతుర్మాసం ముగియగానే తాను గిరిజన ప్రాంతాలలో సంచరిస్తామని వైరాగ్యానందేంద్ర సరస్వతీస్వామి తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖ శారదాపీఠం ఉత్తర పీఠాధిపతికి బాలస్వామి, పీఠం ట్రస్టీలు, ధర్మాధికారి, ఆస్థాన పండితుడు, వేద విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐపీఎల్‌లోకి మళ్లీ షేన్‌వార్న్..?



ఆస్ట్రేలియా స్పిన్ దిగ్గజం షేన్‌వార్న్ మళ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్లోకి అడుగుపెట్టనున్నాడు. వచ్చే ఏడాది జరగనున్న ఐపీఎల్ 11వ సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ జట్టుకి కోచ్‌గా షేన్‌వార్న్ రానున్నట్లు వార్తలు వస్తున్నా యి. బెట్టింగ్ నేపథ్యంలో 2015లో చెన్నై సూపర్ కింగ్స్ పాటు రాజస్థాన్ రాయల్స్ జట్టుపై రెండేళ్ల పాటు నిషేధం విధించారు. తాజాగా ఈ ఏడాది జులై 14తో ఈ నిషేధం ముగియనుంది. దీంతో వచ్చే సీజన్ నుంచి ఈ రెండు జట్లు మళ్లీ ఐపీ ఎల్‌లోకి అడుగుపెట్టనున్నాయి.

# వారాంతంలో స్వల్ప నష్టాలు

ముంబయి: స్థిరాస్తి, బ్యాంకింగ్ రంగాల సందడితో గురువారం ట్రేడింగ్‌లో భారీ లాభాలతో ముగిసిన సూచీలు.. వారాంతంలో నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో మదుపర్లు ఆచితూచి వ్యవహరించడంతో దేశీయ సూచీలు ఆద్యంతం స్తబ్దుగా సాగాయి. చివరకు స్వల్పంగా నష్టాలను చవిచూశాయి.

సెన్సెక్స్ 9 పాయింట్లు కోల్పోయి 31,361 వద్ద.. నిఫ్టీ 9 పాయింట్ల నష్టంతో 9,666 వద్ద స్థిరపడ్డాయి. డాలర్‌తో రూపాయి మారకం విలువు రూ.64.65గా కొనసాగుతోంది.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com